జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989894528

రంగారెడ్డి | శనివారం 16 మే 2026 | సంపుటి : 16 | సంచిక : 291 | పేజీలు : 8 వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from RANGAREDDY, WARANGAL, http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## గొలుసుకట్టు చెరువులతో వరదలకు కట్టడి

### భూగర్భ జలాల పెరుగుదలకూ దోహద

### హైదరాబాద్ మహానగరంలో మొత్తం 1384 చెరువులు

### 625 చెరువులు కనుమరుగు

### కనుమరుగైన చెరువుల జాడ తెలుసుకుని అన్నిటినీ పునరుద్ధరించడమే హైడ్రా లక్ష్యం

### హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

**రాజేంద్రనగర్, మే 15 (ప్రజా జ్యోతి)**

గొలుసుకట్టు చెరువులకు పెట్టింది పేరు మన హైదరాబాద్ అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. లేక్‌సిటీగా పేరున్న ఈ మహానగరంలో మొత్తం 1384 చెరువులుంటే ఇందులో 625 చెరువుల జాడ కనిపించడంలేదు అన్నారు. ఉన్న 759 చెరువులుకూడా ఆక్రమణలకు గురై కనుమరుగయ్యే ప్రమాదంలో ఉన్నాయి. ఉన్న చెరువులను పరిరక్షించడమే కాకుండా.. కనుమరుగైన చెరువుల జాడ తెలుసుకుని అన్నిటినీ పునరుద్ధరించడమే హైడ్రా లక్ష్యం అన్నారు.గొలుసుకట్టు చెరువుల లింకును తిరిగి అనుసంధానించి వరదల కట్టడికి హైడ్రా కృషి చేస్తోందని పేర్కొన్నారు. చెరువుల చెంత ఆహ్లాదకరమైన వాతావరణాన్ని సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యంగా, ఆ దిశగా హైడ్రా పని చేస్తోంది అని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ అన్నారు. శుక్రవారం వే2న్యూస్ కాన్‌క్లేవ్‌లో పాల్గొన్న హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మాట్లాడారు. నగర భవిష్యత్తు, చెరువుల పరిరక్షణ, అర్బన్ ఫ్లడింగ్ వంటి కీలక అంశాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌లోని గాలి వానతో అనేకమంది మృతి చెందారు. పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్నప్పుడే ఇలాంటి ఉపద్రవాలు సంభవిస్తాయి. అందుకే ప్రకృతిని కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. పర్యవరణ హితమైన నగర నిర్మాణం ప్రభుత్వ లక్ష్యం... ఆ దిశగా హైడ్రా ముందుకు సాగుతుందని అన్నారు. వరదల సమస్యకు చెరువులు, నాలాల ఆక్రమణలే ప్రధాన కారణమని ఆయన స్పష్టం చేశారు. ఈ క్రమంలో మొదటివిడతగా 6 చెరువులను అభివృద్ధి చేశాం. మరో 14 చెరువుల అభివృద్ధిని ప్రారంభించాం. నగరం నలుమూలలా ట్యాంక్‌బండ్‌లుండాలనేది ప్రభుత్వ లక్ష్యం ఆ దిశగా.. 4 పెద్ద చెరువులను అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. ఇలా చెరువులన్నీ అభివృద్ధి చెంది.. వాటి చెంత పార్కులు, గ్రీనరీ పెరిగితే - మిగతా6లో

## ఓటర్ జాబితా సవరణ పారదర్శకంగా జరపాలి

### రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌కు కాంగ్రెస్ నేతల వినతి

### ఎన్నికల కమిషనర్‌ను కలిసిన టీపీసీసీ బృందం

**బోయిన్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి):**





తెలంగాణ రాష్ట్రంలో చేపట్టనున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను కోరారు. టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేతృత్వంలో కాంగ్రెస్ ప్రతినిధి బృందం శుక్రవారం బీఆర్‌కే భవన్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ సుదర్శన్ రెడ్డి కు వినతిపత్రం అందజేసింది. ఈ కార్యక్రమంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, అనీల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్ ఒ ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్, ఎమ్మెల్యేలు కవ్వంపల్లి సత్యనారాయణ, నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, ప్రతి అర్హుడైన పౌరుడికి ఓటు హక్కు కల్పించడమే ప్రజాస్వామ్యానికి పునాది అని పేర్కొన్నారు. ఓటర్ జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు, అక్రమాలకు తావు లేకుండా చూడాలని, అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించాలని ఎన్నికల కమిషన్‌ను కోరారు. ప్రజల హక్కుల పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని, పారదర్శక ఎన్నికల విధానమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

## ప్రజా పోరాటాల ఉద్యమ సారధి కామ్రేడ్ బ్రహ్మయ్య

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

### ఘనంగా బ్రహ్మయ్య స్థూప ఆవిష్కరణ, సంస్మరణ సభ

### పేద ప్రజల కోసం చేసిన పోరాటాలు చిరస్మరణీయం

### కార్పొరేట్ శక్తుల కొమ్ము కాస్తున్న కేంద్ర బీజేపీ ప్రభుత్వం

### బిజెపి వచ్చాకే మహిళాపై పెద్ద ఎత్తున అత్యాచారాలు

### బండి భగీరథపై చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు



**యాచారం, మే 15 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలో కామ్రేడ్ పెండ్యాల బ్రహ్మయ్య స్థూప ఆవిష్కరణ, సంస్మరణ సభ ఘనంగా నిర్వహించారు. పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మొదట స్థూప ఆవిష్కరణ చేశారు. అనంతరం నిర్వహించిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు. బ్రహ్మయ్య.. సిపిఎం పార్టీ మండల కార్యదర్శిగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులుగా కార్మిక, కర్షకుల కోసం, పేద ప్రజల కోసం నిరంతరం చేసిన పోరాటం చిరస్మరణీయమన్నారు. పోరాటాల ఉద్యమ సారధి బ్రహ్మయ్య అని ఈ క్రమంలో కార్మిక కర్షక లోకానికి న్యాయం జరిగేంత వరకు ప్రజా పోరాటాల సారధిగా నిబద్ధతతో పని చేసిన తీరు కొనియాడ తగినదన్నారు. బ్రహ్మయ్య ప్రజలలో చిరకాలం నిలిచిపోయారని అన్నారు. ఆయన మన ముందు లేకపోవడం చాలా బాధాకరమన్నారు ఆయన ఆశ సాధన కోసం అంతా పోరాడాలని అన్నారు. దేశ రాజకీయాల్లో మతతత్వ శక్తులు పెరిగిపోయి కార్పొరేట్ శక్తుల కొమ్ముకాస్తున్న కేంద్రంలో మంత్రి కుమారుడు బండి భగీరథపై పోక్సో కేసు నమోదైన ఇప్పటివరకు వారిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చాక మహిళాపై పెద్ద ఎత్తున అత్యాచారాలు జరుగుతున్నాయన్నారు. రాజ్యాంగాన్ని నీరు కారుస్తూ రాజ్యాంగాన్ని రక్షించవలసిన పోలీసులచే భగీరథుని తప్పించాలని ప్రయత్నం పెద్ద ఎత్తున జరుగుతుందని అన్నారు. ఇప్పటికైనా కఠినమైన చర్యలు తీసుకొని మైనర్ బాలిక కుటుంబ సభ్యులకి న్యాయం చేయాలని కోరారు. కులాల వారిగా మతాలవారీగా విభజించి మతోన్మాదాన్ని రెచ్చగొడుతున్నారన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కార్యదర్శి యాదయ్య , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామేల్, రామచందర్, నరసింహ, జగదీష్, చంద్రమోహన్ జిల్లా కమిటీ సభ్యులు అంజయ్య, రావుల జంగయ్య, జగన్, సిహెచ్ జంగయ్య, కిషన్, గోరంకెల్ నరసింహ, మండల కార్యదర్శి సభ్యులు ఏ. జంగయ్య, మండల కమిటీ సభ్యులు, పెద్దయ్య తావు నాయక్, జంగయ్య, వినోద్, విరాటి వెంకటయ్య, లాజర్, జగన్, బాలరాజ్,విప్లవ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఫార్మా మాక్‌టెక్ - ల్యాబ్‌నెక్స్ట్

## ఎక్స్‌పో 2026

### హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించిన ఈఈపీసీ,భారత్

### భారత ఉక్కు పరిశ్రమ పునాదిగా దేశ ఫార్మా రంగం విస్తరిస్తోంది

### జాయింట్ డీజీఎఫ్‌టీ అక్షయ్ ఎస్.సి.

**శేరిలింగంపల్లి, మే 15 (ప్రజాజ్యోతి):**



'ఫార్మా మాక్‌టెక్ - ల్యాబ్‌నెక్స్ట్ ఎక్స్‌పో 2026' రెండో విడతకు సన్నాహకంగా దేశంలోని అగ్రగామి ఇంజనీరింగ్ ఎగుమతుల ప్రోత్సాహక సంస్థ అయిన ఈఈపీసీ భారత్ ఈ రోజు హైదరాబాద్‌లో రోడ్‌షోను నిర్వహించింది. ఫార్మా యంత్రాలు, ల్యాబ్ పరికరాల రంగంలో భారతదేశాన్ని ఆవిష్కరణల కేంద్రంగా తీర్చిదిద్దడంపై ఈ కార్యక్రమంలో చర్చాగోష్ఠులు చేపట్టారు. సెప్టెంబర్ 7 నుంచి 9 వరకు ఢిల్లీలోని భారత్ మండపంలో రెండో విడత 'ఫార్మా మాక్‌టెక్ - ల్యాబ్‌నెక్స్ట్ ఎక్స్‌పో 2026' జరగనుంది. భారత్‌లోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద ఫార్మా ప్రదర్శనలలో ఒకటిగా పేరుగాంచిన ఐపెక్స్‌తో కలిపి ఈ ఎక్స్‌పోను నిర్వహించనున్నారు. ఈ ప్రదర్శనలు ఫార్మా, వైద్యారోగ్య ఇంజనీరింగ్ రంగానికి సంబంధించిన పూర్తి విలువ గొలుసును ఒకే వేదికపైకి తీసుకురానున్నాయి. ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ ప్రాంతీయ సంయుక్త డీజీఎఫ్టీ అక్షయ్ ఎస్.సి... ఈ రంగాల వ్యూహాత్మక మద్దతును ప్రముఖంగా ప్రస్తావిస్తూ, భారతదేశ ఫార్మాస్యూటికల్ (ఔషధ) రంగం భవిష్యత్తు వృద్ధి, దేశీయ ఉక్కు, ఉత్పాదక రంగాల బలంపైనే గణనీయంగా ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఉత్పాదకులు ప్రపంచ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా మారవలసిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. అలాగే ప్రత్యేక యంత్రాల దేశీయ ఉత్పత్తిని వేగవంతం చేయాలని ఆయన పరిశ్రమ రంగాన్ని కోరారు. ఈఈపీసీ భారత్ కార్యనిర్వాహక డైరెక్టర్- కార్యదర్శి అధిప్ మిత్ర స్వాగత ప్రసంగం చేశారు. అమెరికాకు చేసే ఫార్మా ఎగుమతులను 2030 నాటికి 130 బిలియన్ డాలర్లకు పెంచాలని భారత్ లక్ష్యంగా పెట్టుకుందని తెలిపారు. దీనికోసం తయారీదారులు, ఎగుమతిదారులు విలువ ఆధారిత,ఆవిష్కరణలతో కూడిన నైపుణ్యాలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఫార్మా 4.0, ఆటోమేషన్, ప్రిసిషన్ డ్రగ్ డెలివరీ, నాణ్యమైన ల్యాబ్ పరికరాల వంటి తాజా ఆవిష్కరణల గురించి తెలుసుకునేందుకు ఫార్మా మాక్‌టెక్ - ల్యాబ్‌నెక్స్ట్ ఎక్స్‌పో 2026' ఒక విశిష్టమైన అవకాశాన్ని కల్పిస్తుందని ఆయన వివరించారు. ఈ రోడ్‌షోలో పరిశ్రమల నాయకులు, ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఇతర భాగస్వాములు పాల్గొన్నారు. హాజరైన వారికి పరస్పర చర్చలు, నెట్‌వర్కింగ్ కోసం ఈ కార్యక్రమం మంచి అవకాశాన్ని కల్పించింది. ఈ రోడ్‌షోలో జాయింట్ డీజీఎఫ్‌టీ (ఆర్ఏ హైదరాబాద్) అక్షయ్ ఎస్.సీ, సీడీఎస్‌సీఓ డిప్యూటీ డ్రగ్స్ కంట్రోలర్ కే. నరేంద్రన్, హైదరాబాద్ ఈసీజీసీ సీనియర్ మేనేజర్ సురేష్ బాబు అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రంగానికి సంబంధించిన నిపుణులు అభిప్రాయాలను - మిగతా3లో

## ప్రీ-ప్రైమరీ పాఠశాలల్లో ఎక్విప్మెంట్స్ తనిఖీ చేసిన అడిషనల్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్





**పరిగి, మే 15 (ప్రజాజ్యోతి):** పరిగి మండలంలోని ప్రీ-ప్రైమరీ విభాగాలు కలిగిన పాఠశాలలను వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఉమాశంకర్ ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఖుదావంద్‌పూర్ ప్రాథమికోన్నత పాఠశాల, రావులపల్లి ప్రాథమిక పాఠశాల, రంగాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి ప్రభుత్వం సరఫరా చేసిన ప్రీ-ప్రైమరీ ఎక్విప్మెంట్స్, ఆటపరికరాలు అలాగే ఇతర వస్తువుల లభ్యతను పరిశీలించారు.

ఈ సందర్భంగా ఆయా పాఠశాలల తరగతి గదులను సందర్శించి, ప్రధానోపాధ్యాయులతో మాట్లాడి ఎక్విప్మెంట్స్ సక్రమంగా ఉన్నాయా లేదా తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించిన ఆటపరికరాలు, విద్యా సామగ్రిని భద్రంగా ఉంచి వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల వినియోగానికి అందుబాటులో ఉంచాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. అలాగే ప్రతి పాఠశాలకు సంబంధించిన నివేదికలను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ తనిఖీల్లో మండల విద్యాధికారి అంజయ్య పాల్గొన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సాయిలు, బసవేశ్వరి, రఘు తమ తమ పాఠశాలల్లో అందుబాటులో ఉండి వివరాలు అందజేశారు.

## లైబ్రరీ డే విద్యా వారోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఈఓ దూసరాములు





**బషీరాబాద్ మే 15 ప్రజాజ్యోతి :**బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా నిర్వహిస్తున్న విద్య వారోత్సవాల్లో శుక్రవారం లైబ్రరీ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎంఈఓ దూసరాములు, బషీరాబాద్ సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, ఎంపీడీవో సంపత్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తక పఠన యొక్క ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు ప్రతిరోజు పుస్తకాలు చదివే అలవాటు పెంపొందించుకోవాలని, గ్రంథాలయాలను స్వాతినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రతిరోజు విద్యార్థి లైబ్రరీకి వెళ్లి న్యూస్ పేపర్ చదవడం అలవాటు చేసుకోవాలి. గ్రంథాలయంలో మంచి మంచి పుస్తకాలు ఉన్నాయి కాబట్టి చదివి మంచి జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని టైం వృధా చేయకుండా ఉచితంగానే కాబట్టి లైబ్రరీలో పుస్తకాలను చదవడం నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుల హీర్య నాయక్, పిడి గంగన్న, లైబ్రరీ సిబ్బంది నర్సింలు, ఎమ్మార్సీ సిబ్బంది, దత్తాత్రేయ, కమల ప్రసాద్, రావుల ప్రసాద్, జయంతి, తదితరులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రాన్ని పరిశీలించిన మండల అధికారులు





**బషీరాబాద్ మే 15 ప్రజాజ్యోతి :**బషీరాబాద్ మండల కేంద్రంలో ఎంఈఓ కార్యాలయం పక్కన నిర్మిస్తున్న భవిత కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో సంపత్ కుమార్, ఏఈ యశ్వంత్ కుమార్, మండల విద్యాధికారి దూసరాములు, సర్పంచ్ వెంకటేష్ మహారాజ్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు జానకి నిర్మాణం పనులను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంలో వారు మాట్లాడుతూ నిర్మాణం పనులు పురోగతిని పరిశీలించిన అధికారులు పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. భవిత కేంద్రం ద్వారా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది, కమల్ ప్రసాద్, జయంతి,సత్తార్, రామకృష్ణ, వెంకటప్ప ,తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ను వేగవంతం చెయ్యాలి

- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శ్రీనివాస్



**దోమ మే 15 ( ప్రజా జ్యోతి ) :** వికారాబాద్ జిల్లా దోమ మండలంలోని సెర్ప్ ద్వారా గ్రామ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నటువంటి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారి శ్రీనివాస్ మరియు అదనపు డిఆర్డీవో నర్సింలు,డిపిఎం కొమురయ్య,డిపిఎం నర్సింలు పాలేపల్లి,దిర్సంపల్లి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ను సందర్శించారు.కేంద్రాలలో ఏర్పాటు చేయవలసినటువంటి మౌలిక వసతులు, గన్ని బ్యాగులు,పుస్తక నిర్వాహణ,కొనుగోలు చేసినటువంటి ధాన్యాన్ని మిల్లులకు పంపడానికి కావాల్సిన ట్రాన్స్పోర్టేషన్ , ధాన్యం కొనుగోలు చేసినటువంటి రైతుల యొక్క సమాచారాన్ని ట్యాబ్ నందు ఎంట్రీ చేస్తున్నటువంటి సమాచారాన్ని పరిశీలించారు. ధాన్యం యొక్క కొనుగోలు వేగవంతం చేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని కేంద్రం నిర్వహించేటటువంటి నిర్వాహకులకు ఆదేశాలు ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో కమిటీ సభ్యులు,సీసీ లు,రైతులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

### -మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్

- ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

**పరిగి, మే 15 (ప్రజాజ్యోతి):** ప్రజాపాలన - ప్రగతిఎ99 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో భాగంగా పరిగి పట్టణంలోని లైబ్రరీలో శుక్రవారం గ్రంథాలయ దినోత్సవాన్ని మండల విద్యాధికారి ఎం. అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి మున్సిపల్ చైర్ పర్సన్ కుడుముల రజిత వెంకటేష్, మున్సిపల్ వైస్ చైర్మన్ కమల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయూబ్ హాజరయ్యారు. కౌన్సిలర్లు యూసుఫ్, ఆరిఫ్, ఎజాస్, స్థానిక కౌన్సిలర్ అఖిల శ్రీనివాస్ గుప్తా, కో-ఆప్షన్ సభ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు. గ్రంథాలయ ఉద్యోగి హర్షద్, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌తో పాటు పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎమ్మార్సీ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాల నాయకులు హాజరయ్యారు.





ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ రజిత వెంకటేష్ మాట్లాడుతూ, నేటి డిజిటల్ యుగంలో గ్రంథాలయాల ప్రాముఖ్యత తగ్గిపోతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ చరవాణుల్లోనే ఎక్కువ సమయం గడపడం వల్ల పుస్తక పఠనం అలవాటు తగ్గిపోతుందని, దీనివల్ల జ్ఞాపకశక్తి తగ్గడం, మానసిక ఒత్తిడి పెరగడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞాన సముపార్జనతో పాటు వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ రోజూ పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని సూచించారు. గ్రంథాలయాలను వినియోగించుకుని మంచి సమాజ నిర్మాణానికి తోడ్పడే వ్యక్తులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు కూడా గ్రంథాలయాల ప్రాధాన్యతపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. అనంతరం కాంపిటీషన్ పరీక్షలకు సిద్ధమవుతూ ఉత్తమ లైబ్రరీ రీడర్స్‌గా గుర్తింపు పొందిన చందన, ఆంజనేయులు, శ్రావణ్‌లను విద్యాశాఖ తరపున ఘనంగా సన్మానించారు.

# ప్రశాంతంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు






-భక్తుల సందడి మధ్య షీడే రథోత్సవం

-జాతర ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు

-రేణుక ఎల్లమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

-కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబవల్లి

**తాండూరు మే 15 ప్రజా జ్యోతి:-** తాండూర్ మండలం కొత్లాపూరు గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించారు. శుక్రవారం రోజు జరిగిన రథోత్సవం, షీడే ఉత్సవాలకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఎల్లమ్మ తల్లిని రథోత్సవానికి తరలించేందుకు రెండు వర్గాలుగా ఏర్పడిన ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ చైర్మన్ సందీప్ రెడ్డి కుటుంబాల మధ్య కొంతసేపు ఉద్రిక్తంగా కొనసాగింది. పోలీసుల జోక్యంతో అమ్మవారిని రథోత్సవం వరకు తరలించి పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణాలు చేసిన భక్తులు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కరణ్ కోట్ ఎస్సై వినోద్,బషీరాబాద్ ఎస్సై విటల్ ల నేతృత్వంలోని పోలీసులు ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు నవీన్ రెడ్డి, సందీప్ రెడ్డి, బస్సిరెడ్డి, ప్రదీప్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# రాస్నంలో రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

**యాలాల్ మే 15 ప్రజాజ్యోతి:** ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం తాండూర్ వ్యవసాయ పరిశోధన స్థానం నిర్వహించిన "రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు" కార్యక్రమం యాలాల్ మండలంలోని రాస్నం గ్రామం రైతు వేదికలో శుక్రవారం ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డా. కె.పరిమళ మాట్లాడుతూ రైతులు యూరియా వినియోగాన్ని తగ్గించాలని సూచించారు. యూరియా అధికంగా వాడడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని, దీర్ఘకాలంలో పంట ఉత్పాదకత తగ్గే ప్రమాదం ఉందని తెలిపారు.

అలాగే రైతులు రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకృతి పరిరక్షణకు కృషి చేయాలని సూచించారు. అధిక రసాయనాల వాడకం వల్ల పర్యావరణం, నేలతల్లి ఆరోగ్యం దెబ్బతింటుందని, పురుగుల మందుల ప్రభావంతో రైతులకు



మేలు చేసే వానపాములు, మిత్ర పురుగులు కూడా నశిస్తున్నాయని పేర్కొన్నారు. మార్కెట్లో మంచి గిరాకి ఉన్న వరి రకాలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని రైతులకు సూచించారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి శ్వేతా రాణి మాట్లాడుతూ సేంద్రియ వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ సహజ పద్ధతుల ద్వారా రసాయన రహిత పంటలను పండించాలని రైతులకు సూచించారు. నీటి సంరక్షణలో



భాగంగా స్ప్రింక్లర్, డ్రిప్ ఇరిగేషన్ వంటి బిందు సేద్య పద్ధతులను అవలంబించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సల్మాన్, తాండూర్ అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సిములు, పాక్స్ చైర్మన్ సురేందర్ రెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారి శిరీష, గ్రామ సర్పంచ్ కే. సురేఖ, మండల ప్రెసిడెంట్ నర్సి రెడ్డి, ఫిషరీస్ చైర్మన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు

-భక్తుల సందడి మధ్య షీడే రథోత్సవం

-జాతర ఉత్సవాలకు భారీ పోలీసు బందోబస్తు

-రేణుక ఎల్లమ్మ ను దర్శించుకున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

-కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింబవల్లి



**తాండూరు మే 15 ప్రజా జ్యోతి:-** తాండూర్ మండలం కొత్లాపూరు గ్రామ సమీపంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ జాతర ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించారు. శుక్రవారం రోజు జరిగిన రథోత్సవం, షీడే ఉత్సవాలకు తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, కర్ణాటక మాజీ మంత్రి అరవింద్ లింభావలి దంపతులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతర ఉత్సవాలకు వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు. ఎల్లమ్మ తల్లిని రథోత్సవానికి తరలించేందుకు రెండు వర్గాలుగా ఏర్పడిన ప్రస్తుత ఆలయ కమిటీ చైర్మన్ ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాజీ చైర్మన్ సందీప్ రెడ్డి కుటుంబాల మధ్య



కొంతసేపు ఉద్రిక్తంగా కొనసాగింది. పోలీసుల జోక్యంతో అమ్మవారిని రథోత్సవం వరకు తరలించి పూజలు నిర్వహించారు. ఆలయం చుట్టూ ఐదు సార్లు ప్రదక్షిణాలు చేసిన భక్తులు ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించేందుకు కరణ్ కోట్ ఎస్సై వినోద్,బషీరాబాద్ ఎస్సై విటల్ ల నేతృత్వంలోని పోలీసులు ఇరు వర్గాలను సముదాయించే ప్రయత్నం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్రెడ్డి, ఆలయ కమిటీ మాజీ చైర్మన్లు నవీన్ రెడ్డి, సందీప్ రెడ్డి, బస్సిరెడ్డి, ప్రదీప్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, దేవాదాయ శాఖ అధికారి శేఖర్ గౌడ్,కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలకు చెందిన భక్తులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం

రైతులకు మద్దతుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



**యాలాల :(మే 15) ప్రజా జ్యోతి :** రైతులకు ఊరటనిచ్చే విధంగా జుంటుపల్లి,రాస్నం గ్రామాల్లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పట్లోళ్ల నర్సిములు,యాలాల సహకార సంఘం చైర్మన్ సురేందర్ రెడ్డి కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు సరైన ధరలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. మధ్యవర్తుల అవసరం లేకుండా రైతులు నేరుగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తోందని, వ్యవసాయాన్ని లాభదాయకంగా మార్చేందుకు అన్ని విధాల సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,రైతులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నర్సిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహిపాల్ జిల్లా మత్స్యకార సంఘం అధ్యక్షులు శ్రీధర్ జుంటుపల్లి సర్పంచ్ శ్రీవాణిరమేష్ గౌడ్,రాస్నం సర్పంచ్ కావాలి సురేఖ రైతులు జుంటుపల్లి ఉప సర్పంచ్ మహమ్మద్,ఆశప్ప,దప్పు నర్సిములు,కలాల్ చంద్రశేఖర్ గౌడ్ రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# వరి కొనుగోళ్లలో వేగం పెంచాలి

- రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోండి
కలెక్టర్ దేపాక్ తివారి



**వికారాబాద్ ప్రతినిధి, మే 15(ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి, రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ దేపాక్ తివారి మిల్లర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ చాంబర్‌లో మిల్లర్లు, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని తక్షణమే స్వీకరించేందుకు అవసరమైన హమాలిలను సమృద్ధిగా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా మిల్లింగ్ ప్రక్రియను నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం నిల్వలు పేరుకుపోకుండా మిల్లర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ధాన్యం రవాణా, హమాలి, నిల్వ, మిల్లింగ్ వంటి ప్రతి దశలో ఆలస్యం జరగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులకు చెల్లింపులు త్వరితగతిన వారి ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్న కలెక్టర్, వరి కొనుగోలు ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ప్రతి మిల్లులో సంబంధిత అధికారులు పర్యవేక్షణ కొనసాగిస్తారని, మిల్లర్లు తమకు కేటాయించిన లక్ష్యాలను తప్పకుండా పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ శాఖ కూడా పూర్తి సహకారం అందిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, అడిషనల్ ఎస్‌పి రాము నాయక్, డిఆర్డిఎ శ్రీనివాస్, డిఎస్‌పీలు, పౌర సరఫరాల శాఖ, మార్కెటింగ్ శాఖ అధికారులు మోహన్ కృష్ణ, సుదర్శన్, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సొంతింటి కళ నిజం చేసిన ప్రభుత్వం





-కరణ్ కోట్, సంకిరెడ్డి పల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశం
--అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు
-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి

**తాండూరు మే 15 ప్రజా జ్యోతి :-** రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పేదవాడి సొంతింటి కళ నిజం చేసిన ఏకైక ప్రభుత్వం అని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రోజు తాండూరు మండలం కరణ్ కోట్ గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ను ఇందిరమ్మ లబ్ధిదారులు కట్టెల చంద్రకళ, సంకిరెడ్డి పల్లి తండాకు చెందిన రాథోడ్ శోభబాయి, దేవదాస్ లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో పాల్గొని లబ్ధిదారులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ గత ఎన్నికలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి పేదవాడికి సొంతిల్లు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని లక్ష్యాన్ని నెరవేర్చామని చెప్పారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇల్లు లేని పేద ధనిక కుటుంబాలకు సొంతింటి కళను నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రతి ఒక్కరూ ఆనందం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే గా తనను ప్రజలు ఎన్నటికీ మరిచిపోలేని తీపి జ్ఞాపకం అని చెప్పారు. గత ప్రభుత్వం పేదలను పట్టించుకోక ఎన్నో ఇబ్బందులు పడ్డ రోజులు ఇప్పుడు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణంతో దూరమయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, కరణ్ కోట్ గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, సంకిరెడ్డిపల్లి సర్పంచ్ చరణ్ సింగ్, జెన్నె నాగప్ప, బాల్ రెడ్డి, నారాయణ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, ఉదయ భాస్కర్ రెడ్డి, జన్నప్ప, రాజు రెడ్డి, మల్ రెడ్డి, సర్పంచులు పురుషోత్తం రెడ్డి, సుదర్శన్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులు ఇందిరమ్మ లబ్ధిదారులు ఉన్నారు.

## పెట్రో ధరలను పెంచి సామాన్యుల నడ్డి విరిచిన కేంద్రం

- డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్ రెడ్డి



**తలకొండపల్లి/కడ్తాల్ ,మే 15 (ప్రజాజ్యోతి):** పెట్రోల్,డీజిల్ ధరలు పెంచి ప్రజలపై భారం మోపడం కేంద్ర ప్రభుత్వానికి తగదని డీసీసీ అదికార ప్రతినిది గూడూరు శ్రీనివాస్ రెడ్డి,మాజీ జెడ్పిటీసి శ్రీపాతి శ్రీనివాస్ రెడ్డి,కడ్తాల్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బిచ్యా నాయక్,పీఏసీఎస్ డైరెక్టర్ చేగూరి వెంకటేశ్ లు అన్నారు.దేశంలో చమురు కంపెనీల ప్రయోజనం కోసమే మోడీ సర్కారు పనిచేస్తుందని వారు మండిపడ్డారు.కడ్తాల్ మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో శ్రీనివాస్ రెడ్డి,బిచ్యా నాయక్,వెంకటేశ్ లు మాట్లాడుతూ...ఎన్నికల ప్రక్రియ ముగిసిన వెంటనే కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్,సిఎన్జి ధరలు పెంచి ప్రజలపై అదనపు భారం మోవడం దారుణం అన్నారు.లీటర్ రూ. 3 ఒకే సారీ పెంచడం ఎంత వరకు సమంజసమని వారు ప్రశ్నించారు.పెట్రో ధరల పెంపు నిత్యావసర వస్తువులపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఇది పేదలకు మరింత భారంగా మారుతుందని వారు విచారం వ్యక్తం చేశాయి.ఏన్నికల హామీలను బీజేపీ ప్రభుత్వం విస్మరించిందని ఆరోపించారు.కేంద్రంలో ఎన్డీఎ ప్రభుత్వం చమురు కంపెనీలపై నియంత్రణ కోల్పోయిందని మండపడ్డారు.బీజేపీ ప్రభుత్వం సామాన్యుడి జేబుకు చిల్లు పెడుతుందని శ్రీనివాస్ రెడ్డి,బీచ్య నాయక్,వెంకటేశ్ లు ఆరోపించారు.ఎన్నికల సమయంలో ధరలు ఇప్పట్లో పెంచేది లేదని స్వయంగా ప్రధాని మోది ప్రకటించిన విషయాన్ని వారు గుర్తు చేశారు.ఎన్నికలు పూర్తయ్యాక ధరలు పెంచడం వంచనకు గురి చేయడమేనని మండిపడ్డారు.పెంచిన ధరలు తగ్గించే వరకు కాంగ్రెస్ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని ఆయన అన్నారు.

## ఫార్మా మాక్‌టెక్ - ల్యాబ్‌నెక్స్ట్ ఎక్స్‌పో 2026

-మొదటిపేజీ తరువాయి

పంచుకున్నారు. ఫార్మా యంత్రాలు,ల్యాబ్ పరికరాల రంగంలో వస్తున్న కొత్త అవకాశాల గురించి వారు చర్చించారు. ఆవిష్కరణలను ప్రోత్సహించడంలో ప్రభుత్వ చర్యలు,సుస్థిరత, డిజిటల్ పరివర్తన,అత్యాధునిక తయారీ పద్ధతుల వంటి అంశాలపై ఈ చర్చలు సాగాయి.ప్రపంచ దేశాల వ్యాపార ప్రతినిధుల బృందాలతో నిర్వహించే వరుస సెమినార్లు, కాన్ఫరెన్స్‌లు, ముఖాముఖి కొనుగోలుదారు–విక్రేత సమావేశాలు తాజా పరిజ్ఞానాన్ని పంచుకోవడానికి, అంతర్జాతీయ వ్యాపార అవకాశాలను అందిపుచ్చుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని అధిప్ మిత్ర తెలిపారు.

## 'బస్తీ బాట' - ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

### కాంగ్రెస్ యువ నాయకులు ఆకారపు అరుణ్ పటేల్





**ఉప్పల్, మే 15, ప్రజా జ్యోతి :** ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందముల పరమేష్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం వెంకట్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఓల్డ్ రామంతాపూర్ ప్రాంతంలో ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ అధికారులతో కలిసి 'బస్తీ బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు బస్తీలలో పర్యటిస్తూ స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను అరుణ్ పటేల్ అడిగి తెలుసుకున్నారు కాలనీ వాసులు ప్రధానంగా డ్రైనేజీ పైప్‌లైన్ కొత్త మ్యాన్ హోల్స్ ఏర్పాటు చేయాలనీ లో-ప్రెషర్ తాగు నీటి సరఫరా సమస్య వల్ల ప్రజలు ఇబంది పడుతున్నారు కొన్ని గల్లీలో రోడ్లు అద్వానంగా ఉన్నాయి వాటి స్థానంలో కొత్త రోడ్డు నిర్మాణం చేయాలి అని కోరడం జరిగింది ప్రజల ఇబ్బందు లను దృష్టిలో ఉంచుకుని, యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని అక్కడికక్కడే అధికారులను కోరడం జరిగింది.ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందముళ్ల పరమేశ్వర్ రెడ్డి సహకారంతో, అతి త్వరలోనే ఈ సమస్యలను పరిష్కరించి, కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని అరుణ్ పటేల్ ప్రజలకు మాట ఇచ్చారు.ఈ కార్యక్రమంలో శివాలయం మాజీ చైర్మన్ రాజు రెడ్డి శివాలయం డైరెక్టర్ అరుణ్ సాయి కాలనీ వాసులు బి రాము కృష్ణ అశోక్ ఆనంద్ మోహన్ వెంకటయ్య చారి పోశయ్య మహేష్ సందీప్ కుర్మ మహేష్ బిక్షపతి శ్రీకాంత్ ఆకాష్ చోటా రాజేష్ సునీల్ మిట్టు అఖిల్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బండి భగీరథ ను కాపాడేది రాష్ట్ర ప్రభుత్వమే

### మాజీ కార్పొరేటర్ బన్నాల గీత



**ఉప్పల్, మే 15, ప్రజా జ్యోతి :** బండి భగీరథ మైనర్ బాలికపై చేసిన అఘాయిత్యానికి ఫోక్సో కేసు పెట్టి 8 రోజులు నడుస్తున్న అరెస్టు చేయని నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో ట్యాంక్ బండ్ పై అంబేద్కర్ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న చిల్కానగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ అనంతరం నిరసనకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గీతా ప్రవీణ్ మీడియాతో మాట్లాడుతూ బండి భగీరథుడు వెంటనే అరెస్టు చేయాలని మైనర్ బాలికపై చేసిన అఘాయిత్యానికి ఫోక్సో కేసు పెట్టి ఎనిమిది రోజులు గడుస్తున్నా పోలీసులు నిమ్మకు నేరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని, రాష్ట్ర ప్రభుత్వం కూడా బండి భగీరత్ అన్ని రకాలుగా సహకరిస్తుందని అన్నారు.ఇదే బండి భగీరథ స్థానంలో సామాన్యమైన వ్యక్తి ఉండి ఉంటే ఫోక్సో కేసు నమోదు అయి ఉంటే రాష్ట్ర ప్రభుత్వం ఇలాగే వ్యవహరించేదేనా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం మైనర్ బాలికకు న్యాయం జరిగే విధంగా వెంటనే బండి భగీరథ ను అరెస్టు చేసి సిట్ విచారణకి వచ్చే విధంగా అన్ని చర్యలు చేపట్టాలని లేదంటే శుక్రవారం జరిగిన నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా చేస్తామని బండి భగీరథ అరెస్ట్ అయ్యేంతవరకు ఆ పోరాటం ఆగదని హెచ్చరించారు.

## దోమ మండల కేంద్రంలో గ్రంథాలయ వారోత్సవాలు






**దోమ మే 15 ( ప్రజా జ్యోతి ) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక" 99 రోజుల ప్రణాళికలో భాగంగా శుక్రవారం నాడు మండల విద్యాధికారి వెంకట్ మరియు లైబ్రేరియన్ నారాయణ ఆధ్వర్యంలో దోమ మండల కేంద్రంలో ఉన్న గ్రంథాలయంలో "గ్రంథాలయ వారోత్సవాలు" నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో దోమ ఎంపీడీవో గ్యామనాయక్ మాట్లాడుతూ..మండలం లో ఉన్న గ్రంథాలయాన్ని దోమ మండలంలో ఉన్న నాయకులు,విద్యావంతులు,మండల ప్రజలు,విద్యార్థులు అందరూ వినియోగించుకోవాలని అన్నారు.దోమ ఎంఈఓ వెంకట్ మాట్లాడుతూ.. పుస్తకాల పఠనం ద్వారా విజ్ఞానం దొరుకుతుందని, మానసిక బలం చేకూరుతుందని, గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దోమ సర్పంచ్ శివకుమార్ రెడ్డి, వార్డ్ మెంబెర్ వెంకటయ్య, సొసైటీ చైర్మన్,జె.వెంకటయ్య, గర్ల్స్ స్కూల్ హెచ్ఎం విజయ్ కుమార్ , స్వాతి టీచర్ పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్,ఎంఆర్సీ సిబ్బంది గ్రంథాలయ లీడర్ నారాయణ, గ్రామ యువకులు,ప్రజలు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వరి కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

-సకాలంలో తూకం చేసేందుకు రైతులు అందుబాటులో ఉండాలి
-బైపాస్ రోడ్డులోని కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన
-చెంగోల్ సర్పంచ్ నర్సమ్మ



**తాండూరు మే 15 ప్రజా జ్యోతి :-** తాండూర్ మండలం చెంగోల్ గ్రామ శివారు లోని బైపాస్ రోడ్డు మార్గంలో ఏర్పాటు చేసిన డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ నర్సమ్మ సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ నర్సమ్మ కొనుగోలు కేంద్ర నిర్వాహకులు ఏర్పాటుచేసిన తూకం కాటాకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి రైతు కూడా అందుబాటులో ఉండి సకాలంలో తూకం చేసుకునేలా నిర్వాహకులకు సహకరించాలని సూచించారు. రైతులు ఎవరు కూడా ఇబ్బంది పడకుండా దాన్యం వద్ద అందుబాటులో ఉంటే కొనుగోలు దారులు తూకం చేయడం సులువుగా ఉంటుందని చెప్పారు. ధాన్యం. కొనుగోలు సమయంలో వరి ధాన్యం నిలువల వద్ద రైతులు అందుబాటులో లేకపోవడం కారణంగా చూపొద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు వెంకటేష్,రైతులు కొనుగోలు కేంద్రం నిర్వాహకులు ఉన్నారు.


## వీరా రెడ్డి పల్లి లో ఘనంగా ఉమామహేశ్వరుల కళ్యాణోత్సవం

-ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



**తాండూరుమే 15 ప్రజాజ్యోతి:-** తాండూరు మండలం వీరా రెడ్డి పల్లి గ్రామ శివారులో వెలిసిన శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో వేదమంత్రాల సాక్షిగా ఉమా మహేశ్వరుల వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణ మహోత్సవంలో అల్లాపూర్ గ్రామానికి చెందిన విజయ్ కుమార్, విజయలక్ష్మి దంపతులు, శ్రీనివాస్ రెడ్డి శోభ దంపతులు స్వాముల వారి తరపున పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ, బాల్ రెడ్డి దంపతులు, స్థానిక సర్పంచ్ పురుషోత్తం రెడ్డి, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సింలు, పలువురు ప్రజా ప్రతినిధులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలయాన్ని అన్ని విధాల అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని చెప్పారు. జాతర ఉత్సవాలలో భాగంగా స్వామివారి పల్లకి సేవ ఊరేగింపు, అగ్నిగుండ ప్రవేశం రథోత్సవం వంటి కార్యక్రమాలు ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ వేడుకలలో సర్పంచులు సుదర్శన్ రెడ్డి,రామ్ రెడ్డి, పటేల్ విజయ్ కుమార్, ఉపాధ్యాయులు జొన్నల వినోద్ కుమార్, పురుషోత్తం రెడ్డి, నర్సింలు,జైపాల్ రెడ్డి, గ్రామ పెద్దలు నారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు జొన్నల బస్వరాజ్, పలువురు భక్తులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## భార్యాభర్తల మధ్య గొడవతో ఇంటి నుండి వెళ్లిపోయిన భర్త



**అబ్దుల్లాపూర్ మెట్టు మే 15 (ప్రజాజ్యోతి):** భార్యాభర్తల మధ్య చోటు చేసుకున్న గొడవ కారణంగా భర్త ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి. నాగరాజు గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం ప్రియదర్శిని కాలనీలో కడుగు యాకూబ్(55) అనే వ్యక్తి తన భార్య తో కలిసి నివసిస్తున్నాడు. భార్యాభర్తలు ఇద్దరూ గత నాలుగు సంవత్సరాలుగా పండ్ల వ్యాపారం చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు.ఈ క్రమంలో ఈనెల 14 గురువారం నాడు డబ్బుల విషయంలో భార్యాభర్తల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.అనంతరం యాకూబ్ అక్కడి నుండి వెళ్లిపోయాడు.అదే రోజు సాయంత్రం 4 గంటల సమయంలో ఇంటికి చేరుకున్న భార్యకు యాకూబ్ కనిపించలేదు. బంధువుల ఇళ్లల్లో,పరిసర ప్రాంతాల్లో,ఇరుగుపొరుగు వారి వద్ద ఆరా తీసిన కూడా ఫలితం లేకపోవడంతో హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు స్వీకరించి మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లుగా ఇన్స్పెక్టర్ నాగరాజు గౌడ్ తెలిపారు.బంధువులు, పరిచయస్తులు, ఇరుగుపొరుగు వాళ్లకు యాకూబ్ ఆచూకీ తెలిస్తే హయత్ నగర్ పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని ఆయన తెలిపారు.

## జాతీయ ఐస్ స్కేటింగ్ పోటీలకు ఎంపికైన సాత్విక్‌కు ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందనలు



**బోయిన్ పల్లి, మే 15.(ప్రజా జ్యోతి) :** ఐస్ స్కేటింగ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో డెహ్రాడూన్‌లో నిర్వహించిన జిల్లా, రాష్ట్ర స్థాయి ఐస్ స్కేటింగ్ పోటీలలో రెండు బంగారు పతకాలు సాధించి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించిన మాస్టర్ సాత్విక్‌ను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ అభినందించారు. కంటోన్మెంట్ నియోజకవర్గం అన్నా నగర్ ప్రాంతానికి చెందిన శ్రీను కుమారుడు మాస్టర్ సాత్విక్ శుక్రవారం ఎమ్మెల్యేను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాత్విక్‌ను శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, చిన్న వయసులోనే జాతీయ స్థాయికి ఎదిగి కంటోన్మెంట్ ప్రాంతానికి సాత్విక్ గర్వకారణంగా నిలిచాడన్నారు. భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మరింత రాణించేలా తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. స్కేటింగ్ క్రీడలో యువ క్రీడాకారులకు అవసరమైన ప్రోత్సాహం, వసతులు కల్పించేలా ప్రభుత్వ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్తామని పేర్కొన్నారు. యువత క్రీడల్లో రాణించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతిభావంతులైన క్రీడాకారులను ప్రోత్సహించడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## గ్రంథాలయంలో ఆకట్టుకున్న పుస్తక ప్రదర్శన





**తలకొండపల్లి,మే15 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణలో భాగంగా శుక్రవారం తలకొండపల్లి మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన పుస్తక ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ పుస్తక ప్రదర్శనకు పాఠకులు,నాయకులు తలకొండపల్లి మండల కేంద్రంలోని పెద్దలు హాజరై ముందుగా గ్రంథాలయంలో శ్రీ సరస్వతి పూజను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పాఠకులు దోమ మోహన్ రెడ్డి మాట్లాడుతూ...గ్రంథాలయాలు విజ్ఞాన బండారాలని,గ్రంథాలయాలు ఉద్యోగ కల్పనకు కావలసిన పుస్తకాలతో పాటు,సైన్స్,ఆధ్యాత్మిక,చరిత్ర,భక్తి, వినోదాన్ని అందించే అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా విద్యావంతులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రతిరోజు పఠణం ఎంతో ముఖ్యమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠకులు దోమ మోహన్ రెడ్డి,నరసింహారెడ్డి,తిరుమని రవి గౌడ్,కిషోర్,యాదయ్య వార్డు సభ్యులు వెంకటేష్,లక్ష్మీకాంత్,మీసేవ మల్లేష్,పద్మ కిషోర్,పెరుమల్ల జంగయ్య,మహేష్ ఎంఈఓ కార్యాలయ సిబ్బంది,గ్రంథాలయ సిబ్బంది,గ్రామపెద్దలు పాల్గొని పుస్తక ప్రదర్శనను తిలకించారు.

## వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివింద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయం


– ప్రజలకు మజ్జిగ, పండ్లు, మంచినీరు పంపిణీ చేసిన ఎంసీఆర్ కాంప్లెక్స్ కమిటీ సభ్యులు




**కూకట్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీ రామాలయం దేవాలయం ముందు ఉన్న ఎంసీఆర్ కాంప్లెక్స్ వద్ద వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలను ఆకట్టుకుంది. ఎంసీఆర్ కాంప్లెక్స్ అధ్యక్షులు అభిలాష్ రెడ్డి, స్వాతి దంపతులు ఆధ్వర్యంలో ఈ చలివేంద్రంలో ప్రజలకు చల్లని మంచినీరు, మజ్జిగతో పాటు పండ్లను పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి హాజరై చలివేంద్రం వద్దకు వచ్చిన ప్రజలకు స్వయంగా మజ్జిగ, పండ్లు, మంచినీరు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు సేవా భావంతో ముందుకు వచ్చిన అభిలాష్ రెడ్డి -- స్వాతి దంపతులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి సంవత్సరం ఇలాంటి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జి. ప్రసాద్, లక్ష్మీనారాయణ, కొండా రెడ్డి, వైవి రావు, నర్సింగ్ రావు, సూర్యనారాయణ తదితరులు పాల్గొని మజ్జిగ, పండ్ల పంపిణీలో చురుకుగా పాల్గొన్నారు. అలాగే ఎంసీఆర్ కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, జయలక్ష్మి, స్వాతి, శివప్రసాద్, రవి రెడ్డి, సురేష్ బాబు, శ్రావణి తదితరులు సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి కమిటీ సభ్యుడిని పురేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. వేసవి వేళ ప్రజలకు ఉపశమనం కలిగించే విధంగా నిర్వహించిన ఈ చలివేంద్రం స్థానిక ప్రజల ప్రశంసలను అందుకుంది.

## సెంట్రింగ్ పనుల బందుకు పిలుపునిచ్చిన కార్మికులు..

మాజీ కార్పొరేటర్ జగన్ వాల్ పోస్టర్ ఆవిష్కరింపజేసిన.. గ్రేటర్ హైదరాబాద్ కార్మిక సంఘం నాయకులు.



**కుత్బుల్లాపూర్ మే 15(ప్రజా జ్యోతి ):** సెంట్రింగ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16వ తేదీ నుండి సెంట్రింగ్ బంద్ నిర్వహించనున్న కార్మికులు శుక్రవారం డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ ఆయన కార్యాలయంలో కలిసి బంద్ గూడ ప్రతులను ఆవిష్కరింపజేశారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక సంఘాలకు, కార్మికులకు ఎల్లవేళలా తన మద్దతు ఉంటుందని తెలిపారు. అనంతరం కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ తాము ప్రధానంగా న్యాయమైన 12 డిమాండ్లతో బందుకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. తమ ముఖ్యమైన డిమాండ్లలో ప్రమాద బీమా రెట్టింపు చేయాలని డిమాండ్ చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. తిరిగిన అదనపు ఖర్చుల కారణం చేత సెంట్రింగ్ ధరలను పెంచడం ఉన్నట్లు తెలిపారు. లిఈ కార్యక్రమంలో. కుమార్. కృష్ణ. ప్రభాకర్ .జయపాల్. కేశవులు. స్వామి. రాము. సుదర్శన్. ఆంజనేయులు. మానయ్య. హనుమంతు. సాయిలు యాదవ్ బ్రహ్మానందం చారి. వెంకటేష్ శ్రీనివాస్.తదితరులు పాల్గొన్నారు

## ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐదవ రోజు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"

– "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం విజయవంతం,





**ఉప్పల్, మే 15, ప్రజా జ్యోతి :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక"లో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాల్లో ఐదవ రోజు "మన గ్రంథాలయ జ్ఞానోత్సవం" కార్యక్రమాన్ని ఉప్పల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.విజయకుమార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, కళాశాల గ్రంథాలయంలో విద్యార్థుల విద్యాభివృద్ధికి అవసరమైన అనేక విలువైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భారత ప్రభుత్వం ప్రారంభించిన "వన్ నేషన్ వన్ సబ్‌స్క్రిప్షన్ ( ఓఎన్ఓఎస్ ) "నేషనల్ డిజిటల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా (NDLI) వంటి డిజిటల్ వేదికల ద్వారా విద్యార్థులు నమోదు చేసుకొని ఈ-బుక్స్, రిఫరెన్స్ పుస్తకాలు, రీసెర్చ్ పబ్లికేషన్స్, జర్నల్స్, వీడియో లెక్చర్లు తదితర విద్యా వనరులను విస్తృతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రంథాలయ సమన్వయకర్త డాక్టర్ చంద్రసాగర్ మాట్లాడుతూ, డిజిటల్ లైబ్రరీతో పాటు భౌతిక పుస్తకాల వినియోగాన్ని కూడా పెంచుకొని విద్యార్థులు పోటీ పరీక్షలకు సమర్థవంతంగా సిద్ధం కావాలని కోరారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రసన్న హరికృష్ణ కళాశాల గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు సంబంధించిన విలువైన పుస్తకాలను అందజేశారు. అలాగే విజయవాడకు చెందిన వ్యవసాయ శాఖ సీనియర్ అసిస్టెంట్ సెక్రటరీ శ్రీమతి ఎల్. మణి గారు పీజీ ఎంట్రన్స్, లా సెట్, హెడ్‌సెట్ ఇతర పోటీ పరీక్షలకు సంబంధించిన ప్రాక్టికల్స్ మాన్యువల్స్‌ను గ్రంథాలయానికి బహూకరించారు. వారికి కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ విజయ్ కుమార్ ను ఈ గ్రంథాలయ సేవలకు సమన్వయం చేసినందుకు ఘనంగా సత్కరించారు. కళాశాల గ్రంథాలయానికి డాక్టర్ జి. తిరుపతయ్య గారు జూ మరియు ICET పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ చేతుల మీదుగా కళాశాలలో "కాంపిటేటివ్ సెల్"ను ప్రారంభించారు. పోటీ పరీక్షలకు అవసరమైన పలు రకాల పుస్తకాలు అధ్యయన వనరులు ఈ విభాగంలో ప్రత్యేకంగా అందుబాటులో ఉంటాయని తెలిపారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణ మాట్లాడుతూ, కళాశాల గ్రంథాలయ అభివృద్ధికి పుస్తక దాతలు ముందుకు రావాలని, కళాశాల తరఫున అందజేసే ప్రతి పుస్తకాన్ని ఆనందంగా స్వీకరిస్తామని పేర్కొన్నారు. కళాశాల గ్రంథాలయాన్ని విరివిగా వినియోగిస్తున్న విద్యార్థుల్లో ఎంపిక చేసిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఇందులో ప్రథమ బహుమతిని బి.జెడ్‌సీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని ఏ. రోషిని అందుకున్నారు. అదేవిధంగా కళాశాలలో బుక్ ఎగ్జిబిషన్‌ను కూడా ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ రాజశ్రీ, విశ్వనాథ్ కుమార్, యమునారాణి, గీత, డాక్టర్ శ్రీనివాసరావు, స్రవంతి, అనురాధ, సూర్య, అరుణ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

– ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడిలా పనిచేయాలి

– కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేడెక్కుతున్న వేళ, శుక్రవారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గానికి చెందిన మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కీలక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని తీవ్ర స్థాయిలో విమర్శించారు. ఎన్నో ఏళ్లుగా ఒకే ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల ఓట్లను సైతం తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ప్రజల్లో తీవ్ర ఆందోళన నెలకొందని పేర్కొన్నారు. ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా పక్కనపెట్టి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళుతోందని, అలాంటి పరిస్థితులను ప్రజల్లో ఎండగట్టే బాధ్యత ప్రతి బీఆర్ఎస్ కార్యకర్తపై ఉందని స్పష్టం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేస్తూ ప్రజలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు మాజీ కేసీఆర్ నాయకత్వం వైపు ప్రజలు మళ్లీ ఆశతో చూస్తున్నారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గత రెండున్నర సంవత్సరాల్లో రాష్ట్రానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదని విమర్శించిన ఆయన, ఇకనైనా ప్రజా సమస్యల పరిష్కారం, అభివృద్ధిపై దృష్టి సారించాలని సూచించారు. ప్రజలతో మమేకమై వారి కష్టసుఖాల్లో భాగస్వాములవుతూ, "మేమున్నాం" అనే ధైర్యాన్ని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందించాలని ఆయన కోరారు. త్వరలోనే కూకట్‌పల్లి నియోజకవర్గ స్థాయిలో బీఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ సమావేశంలో కూకట్‌పల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ సతీష్ అరోరా, మాజీ కార్పొరేటర్లు నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, పండాల సతీష్ గౌడ్, జూపల్లి సత్యనారాయణ, మందడి శ్రీనివాసరావు, సాభియా గౌసుద్దీన్, పగడాల బాబురావు, తూము శ్రావణ్ కుమార్, మహేశ్వరి శ్రీహరి తదితర ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వివేకానంద నగర్‌లో సర్వీస్ రోడ్డు పనులకు వేగం

– ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఆదేశాలతో రంగంలోకి అధికారులు

– షాపు యజమానులు, వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో త్వరలోనే రోడ్డు పనుల పూర్తి



**కూకట్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కట్టుబడి ఉన్న ఎమ్మెల్యే, పి.ఎ.సి చైర్మన్ అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న సర్వీస్ రోడ్డు సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపారు. ఈ నేపథ్యంలో వివేకానంద నగర్ మెయిన్ రోడ్డులోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుంచి వివేకానంద చౌరస్తా వరకు మిగిలిపోయిన సర్వీస్ రోడ్డు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే గాంధీ, మున్సిపల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ శాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులతో కలిసి ప్రత్యక్షంగా పర్యటించారు. రోడ్డుపై అడ్డంకిగా ఉన్న విద్యుత్ పోల్స్, నేమ్ బోర్డులు, ముందుకు వచ్చిన షెడ్లు, పైపులను తొలగించి రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ పిలుపుకు స్పందించిన స్థానిక షాపు యజమానులు తమ షాపుల ముందున్న బోర్డులు, పైపులు తొలగించి రోడ్డు పనులకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజల సౌకర్యార్థం చేపడుతున్న ఈ అభివృద్ధి కార్యక్రమానికి తమ సంఘం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ, ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే లక్ష్యమని, మిగిలిపోయిన సర్వీస్ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుకు బాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో టిపిఎస్ మధు, ఎలక్ట్రిసిటీ ఏఈ చైతన్య, ట్రాఫిక్ సీఐతో పాటు వెల్ఫేర్ కమిటీ సభ్యులు జి. నర్సింగ్ రావు, లక్ష్మీనారాయణ, కిషోర్, జి. ప్రసాద్, వెంకటేశ్వరరావు, కె.వి.రావు, కొండారెడ్డి, డి. వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలపై వెంటనే స్పందించే నాయకత్వం

రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్



**ఉప్పల్, మే 15, ప్రజా జ్యోతి :** బస్తీ బాటలో మరోసారి ప్రజల మనసులు గెలుచుకున్న రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా రామంతపూర్ డివిజన్ ఇంద్రానగర్ శేఖర్ బస్తీ మజీద్ గల్లీలో పర్యటించిన రామంతపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ రఫీక్ కు స్థానిక ప్రజలు తీవ్ర లో వోల్టేజ్ సమస్యను వివరించారు. విద్యుత్ సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని తెలుసుకున్న వెంటనే స్పందించిన రఫీక్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అలాగే ఏఈ లావణ్య తో ఫోన్‌లో మాట్లాడి విద్యుత్ అధికారులను సారయ్య శ్రీనివాస్ సంఘటన స్థలానికి పిలిపించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



సమస్య ఎక్కడైనా...
ప్రజలకు ఇబ్బంది ఏదైనా...
ముందుండేది మొహమ్మద్ రఫీక్ !
"ప్రజల కోసం పోరాటం... సమస్య పరిష్కారం వరకు నిరంతర పోరాటం"ఈ కార్యక్రమంలో ఆదినారాయణ గౌడ్ , గంగపుత్ర భాస్కర్ లఘుసాని శ్రీనివాస్ గౌడ్ ఎండీ షకీల్ అబ్దుల్ మతిన్ మహేష్ ఎండీ నయీమ్ చిన్న కుమార్ శివ తదితరులు పాల్గొన్నారు

# పేదవాడిపై కేంద్ర ప్రభుత్వం కన్నెర్ర..
# పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై సీపీఎం ఆగ్రహం

- లిటరుకు రూ.3 పెంపుతో సామాన్యుడి నడ్డి విరుస్తున్నారు
- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బీజేపీ సర్కార్
- బాలానగర్, భరత్ నగర్‌లలో సీపీఎం ఆధ్వర్యంలో భారీ నిరసన




**బాలానగర్, మే 15 (ప్రజా జ్యోతి) :** కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలను భారీగా పెంచుతూ పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తోందని సీపీఎం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యవర్గ సభ్యులు ఐలాపురం రాజశేఖర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెరిగిన ఇంధన ధరలకు నిరసనగా శుక్రవారం బాలానగర్‌లోని సీపీఎం కార్యాలయం వద్ద, భరత్ నగర్‌లో పార్టీ శ్రేణులు ధర్నా చేపట్టాయి. ఈ సందర్భంగా ఐలాపురం రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఇప్పటికే ఆకాశాన్ని తాకుతున్న నిత్యావసర వస్తువుల ధరలు, ఇప్పుడు లీటరు పెట్రోల్, డీజిల్‌పై రూ. 3 పెంచడం వల్ల మరింత పెరిగి సామాన్యుడి జేబుకు చిల్లు పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరల పెంపు లేదని అబద్ధాలు చెప్పిన ప్రధాని, ఫలితాలు రాగానే దేశ పరిస్థితి సాకుతో ధరలు పెంచడం అత్యంత దుర్మార్గమని విమర్శించారు. యుద్ధాల పేరుతో సాకులు చెబుతూ, చమురు కంపెనీ దళారులకు లాభం చేకూర్చడమే ధ్యేయంగా కేంద్రం పనిచేస్తోందని, ప్రజల రక్తాన్ని తాగుతూ కార్పొరేట్ పెట్టుబడిదారులకు ఊడిగం చేస్తోందని మండిపడ్డారు. దేశంలో ఏ విపత్తు వచ్చినా ప్రజలను దోచుకోవడమే పనిగా పెట్టుకున్నారని, కేంద్ర ప్రభుత్వం పన్ను రాయితీలు ఇచ్చి ఉంటే సామాన్యులకు ఉపశమనం లభించేదని ఆయన పేర్కొన్నారు. పెంచిన పెట్రోల్, డీజిల్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని, లేని పక్షంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంజి, కమల్, లక్ష్మి, రాజు, శ్రీను, ఇతర కార్యకర్తలు పాల్గొని కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక నినాదాలతో నిరసన తెలిపారు.

## బండి భగీరథను వెంటనే అరెస్ట్ చేయాలని మహిళా సమాఖ్య డిమాండ్




**ఉప్పల్, మే 15, ప్రజా జ్యోతి :** బోడుప్పల్ సర్కిల్ 10 వ, డివిజన్ భగత్ సింగ్ నగర్ కాలనీలో మహిళా సమాఖ్య కార్యదర్శి సిహెచ్ మాధవి ఆధ్వర్యంలో బండి భగీరథను వెంటనే అరెస్టు చేయాలని శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి సిహెచ్ మాధవి మాట్లాడుతూ బండి భగీరథపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకొని అరెస్ట్ చేయాలని మహిళా సమాఖ్య నాయకులు డిమాండ్ చేశారు.మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో ప్రభుత్వం పోలీస్ శాఖ ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు లోనుకాకుండా నిష్పాక్షికంగా విచారణ జరిపి, నిజాలు బయటపెట్టి బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య నాయకులు మాట్లాడుతూ, "చట్టం ముందు అందరూ సమానమే. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిపై సమగ్ర దర్యాప్తు జరిపి, చట్ట ప్రకారం తక్షణ చర్యలు తీసుకోవాలి. మహిళలు, చిన్నారుల భద్రత విషయంలో నిర్లక్ష్యం తగదు"అని పేర్కొన్నారు.అదేవిధంగా బాధిత కుటుంబానికి పూర్తి భద్రత కల్పించి, సంఘటనపై పారదర్శక విచారణ జరపాలని మహిళా సమాఖ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు పాల్గొన్నవారు జి రాజమ్మ, పద్మ, నాగమణి, వెంకటమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్



**కుత్బుల్లాపూర్ మే 15(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని అనారోగ్యం కారణంగా వివిధ హాస్పిటల్ లో చికిత్స చేయించుకున్న ఆనంద్ రావు, ఇప్పిలి వెంకట్రావు, మహమ్మద్ రహీముద్దీన్, వాణి, కాముని నగేష్ మంజూరైన మొత్తం మూడు లక్షల నలభై వేలు (3,40,000) రూపాయల విలువైన సిఎంఆర్ ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబాలకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ళిసీఎంర్ఫ్ రి అనేది మధ్యతరగతి నిరుపేద ప్రజలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని తెలియజేశారు, నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ కార్యాలయంలో అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన సంక్షేమ పథకాలు అర్హులందరికీ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు, ఈ సందర్భంగా వారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు జిల్లా ఇన్చార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జయరాం, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బొంబ్బ రంగారావు, చౌద శ్రీనివాస్, నాగిల్ల శ్రీనివాస్, శ్యామ్, నర్సింగ్, మురళి, సంపత్ గౌడ్, జయరాం, డాన్ శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

## సీఎంఆర్ఎఫ్ చెక్కులతో నిరుపేదలకు ఆర్థిక భరోసా

- కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**తలకొండపల్లి,మే15 ప్రజాజ్యోతి:** నిరుపేదలకు సీఎం సహాయ నిధి చెక్కులు ఎంతో భరోసాను కల్పిస్తున్నాయని,రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సీఎంఆర్ఎఫ్ చెక్కులు పేదల పాలిట వరంగా మారిందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెంకటాపూర్ గ్రామానికి చెందిన నార్ల తిరుపతమ్మకు రూ.19వేలు,తిరుమణి శ్రీనివాస్ గౌడ్ కు రూ.30వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం నుండి సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు చేయడం జరిగింది.ఈ సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హైదరాబాద్లోని ఆయన నివాసంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి కృషి చేస్తుందని అన్నారు.కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకునే పేద వారికి సైతం తిరిగి డబ్బులు అందించి వారికి చేయూతనివ్వలనే ఉద్దేశంతో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ పయ్యావుల రమేష్ యాదవ్,నాయకులు రేణు రెడ్డి,కాకి కృష్ణ,ఆంజనేయులు,విజయ్ రాథోడ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు తదితరులు ఉన్నారు.

## పిట్ల నాగేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా

. మెగా మెడికల్ క్యాంపులో వందలాది మందికి ఉచిత వైద్య సేవలు




**బోయిన్ పల్లి, మే 15.(ప్రజా జ్యోతి):**కంటోన్మెంట్ నియోజకవర్గంలోని మోండా డివిజన్ మారేడ్పల్లిలో బీజేపీ రాష్ట్ర ఓబీసీ కోఆర్డినేటర్ పిట్ల నాగేష్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యుడు ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ కేక్‌ను కట్ చేసిన ఎంపీ ఈటెల రాజేందర్, పిట్ల నాగేష్‌ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాగేష్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆర్‌వీఎం ఆస్పత్రి సహకారంతో ఉచిత మెగా మెడికల్ క్యాంపును నిర్వహించారు.శిబిరంలో పాల్గొన్న రోగులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, మేజర్ ఆపరేషన్లు అవసరమైన వారికి ఆర్‌వీఎం ఆస్పత్రిలో చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ మెడికల్ క్యాంప్‌కు స్థానిక ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక, తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , చింతల మాణిక్య రెడ్డి, శ్రీనివాస్ వర్మ, సూర్యతో పాటు వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని పిట్ల నాగేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ధరల నియంత్రణలో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలం

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్
- పేదవాడి పొట్ట కొట్టేలా కేంద్ర బిజెపి ప్రభుత్వ పాలన
- ధరల పెంపును తగ్గించకుంటే ఆందోళనలు చేపడతాం



**యాచారం, మే 15 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరుగుతాయన్న సాకుతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేందుకు కుట్ర చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్ పవార్ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడిన ఆయన కేంద్ర వైఖరిపై నిప్పులు చెరిగారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచకుండా ఆపి, ఇప్పుడు ప్రజల నెత్తిన భారం మోపేందుకు సిద్ధమయ్యారన్నారు. ఎన్నికలు అయిపోగానే లీటరుపై రూ.3 నుంచి రూ.4 వరకు పెంచడం సిగ్గుచేటు అని విమర్శించారు. మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధర రూ.1,400 పెరగడంతో సామాన్యుడు బతకలేని దుస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ రేట్లు కూడా పెంచితే నిత్యావసరాల ధరలు కొండెక్కుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా ధరలు పెంచని దేశం భారత్ అని గొప్పలు చెప్పుకునే కేంద్రం, ఇప్పుడు ప్రజలను ఎందుకు పీడిస్తోంది? అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం పేదవాడి పొట్ట కొట్టే పాలన చేస్తుందని ధరల నియంత్రణలో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ధరల పెంపును వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ధరల నియంత్రణలో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలం

- టిపిసిసి ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్
- పేదవాడి పొట్ట కొట్టేలా కేంద్ర బిజెపి ప్రభుత్వ పాలన
- ధరల పెంపును తగ్గించకుంటే ఆందోళనలు చేపడతాం



**యాచారం, మే 15 (ప్రజాజ్యోతి):** అంతర్జాతీయ మార్కెట్లో క్రూడాయిల్ ధరలు పెరుగుతాయన్న సాకుతో కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్ ధరలు పెంచేందుకు కుట్ర చేస్తోందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆంగోత్ వెంకటేష్ పవార్ తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడిన ఆయన కేంద్ర వైఖరిపై నిప్పులు చెరిగారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిసే వరకు ధరలు పెంచకుండా ఆపి, ఇప్పుడు ప్రజల నెత్తిన భారం మోపేందుకు సిద్ధమయ్యారన్నారు. ఎన్నికలు అయిపోగానే లీటరుపై రూ.3 నుంచి రూ.4 వరకు పెంచడం సిగ్గుచేటు అని విమర్శించారు. మూడు నెలల్లోనే వాణిజ్య సిలిండర్ ధర రూ.1,400 పెరగడంతో సామాన్యుడు బతకలేని దుస్థితి దాపురించిందన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ రేట్లు కూడా పెంచితే నిత్యావసరాల ధరలు కొండెక్కుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత నాలుగేళ్లుగా ధరలు పెంచని దేశం భారత్ అని గొప్పలు చెప్పుకునే కేంద్రం, ఇప్పుడు ప్రజలను ఎందుకు పీడిస్తోంది? అని ప్రశ్నించారు. బీజేపీ ప్రభుత్వం పేదవాడి పొట్ట కొట్టే పాలన చేస్తుందని ధరల నియంత్రణలో కేంద్ర బిజెపి ప్రభుత్వం విఫలమైందన్నారు. ధరల పెంపును వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## ప్రజలు జనగణన సర్వేకు పూర్తి సహకారం అందించాలి

జనగణన సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలి

---జిహెచ్ఎంసి మున్సిపల్ కమిషనర్ ఆర్.వి. కర్ణన్

శంషాబాద్ సర్కిల్ 118 వ డివిజన్ లో జనగణ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్



**రాజేంద్రనగర్, మే 15 (ప్రజా జ్యోతి)** ప్రజలు జనగణన సర్వేకు పూర్తి సహకారం అందించాలని జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని శంషాబాద్ జిహెచ్ఎంసి సర్కిల్ 118 వ డివిజన్‌లో నిర్వహిస్తున్న జనగణన సర్వే ప్రక్రియను శు క్రవారం గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆర్.వి. కర్ణన్ పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జనగణన సర్వేలో జనగణ చేయడానికి ఇంటికి వచ్చిన సిబ్బందికి తమ పూర్తి వివరాలు అందించి సహకరించాలన్నారు. సర్వే చేస్తున్న అధికారులు సిబ్బంది సర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. ప్రతి ఇంటి వద్ద పూర్తి వివరాలు సేకరించి వివరాలను క్లుప్తంగా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ, శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు,జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## బహదూర్‌పల్లిలో చెరువులు కబ్జా.. అధికారులు మౌనమేనా..?



- హైడ్రా ఉన్నా ఆగని చెరువుల ఆక్రమణలు
- భవిష్యత్ తరాల కోసం చెరువులు కాపాడాలంటూ ప్రజల విజ్ఞప్తి

**కుత్బుల్లాపూర్ మే 15(ప్రజా జ్యోతి ):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లి డివిజన్ పరిధిలోని బొబ్బఖాన్ చెరువు, సందయ్య కుంట, ఫిర్జాది కుంట, నేరెళ్ల కుంట, మల్లన్న కుంటలు క్రమంగా కబ్జాలకు గురై కనుమరుగవుతున్నాయని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది.చెరువులు, కుంటలు ఆక్రమణలకు గురవడంతో భూగర్భ జలాలు అడుగంటిపోతున్నాయని, దీంతో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్లపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. భవిష్యత్తు తరాలకు నీటి వనరులను కాపాడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా వంటి సంస్థను ఏర్పాటు చేసినప్పటికీ, స్థానిక స్థాయిలో మాత్రం ఆక్రమణలు నిర్భయంగా కొనసాగుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.గత ప్రభుత్వం అయిన బిఆర్ఎస్ హయాంలో స్థానిక నాయకుల కనుసన్నల్లోనే చెరువులు, కుంటలు కబ్జాలకు గురయ్యాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మరోవైపు చెరువులు, కుంటలను పరిరక్షించాల్సిన ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు మాత్రం "డోంట్ కేర్" ధోరణితో వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.గత వర్షాకాలంలో అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అనేక కాలనీలు ముంపుకు గురయ్యాయని గుర్తుచేస్తూ, ఇప్పటికైనా అధికారులు స్పందించి చెరువులు, కుంటల్లో జరిగిన అక్రమ నిర్మాణాలను తొలగించి వాటిని పునరుద్ధరించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఆక్రమణల్లో ఉన్న చెరువులు, కుంటలను కాపాడి ప్రజల భవిష్యత్తును రక్షించాలని వారు కోరుతున్నారు.

## ఆర్థిక, ఆరోగ్య భద్రతనిచ్చేది సీఎంఆర్ఎఫ్ ఎల్ఓసీ.



**కుత్బుల్లాపూర్ మే 15(ప్రజా జ్యోతి ):** అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు చేయించిన ఎల్ఓసీ పత్రాలను చింతల్ లోని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా డివిజన్లకు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు లబ్దిదారులకు అందజేశారు. ఎల్వోసీ పత్రాల అందజేతలో భాగంగా..సిఎంసి నిజాంపేట్ సర్కిల్ ప్రగతి నగర్ డివిజన్ కు చెందిన చోళ్ళేటి క్రిష్ణ చారి తండ్రి చోళ్ళేటి ఉపేంద్ర చారి కు రూ.1,00,000/- (ఒక లక్ష) మంజూరు కాగా...బాచుపల్లి డివిజన్ మాదేరి పద్మ భర్త మాదేరి కృష్ణ రూ.1,75,000/-(ఒక లక్షా డెబ్బై ఐదు వేల రూపాయలు) మంజూరు కాగా.. 125 - గాజుల రామారం డివిజన్ కు చెందిన షేక్ రిజ్వాన్ తండ్రి షేక్ హాసన్ కు రూ.1,00,000/- (ఒక లక్ష రూపాయలు) మంజూరు కాగా ఎల్వోసీ పత్రాలను ఆయా డివిజన్లకు చెందిన నాయకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్ రవి కిరణ్, పాక్స్ డైరెక్టర్ పరుశ శ్రీనివాస్ యాదవ్, నాయకులు అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, బొబ్బ శ్రీనివాస్, శివా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలి

నామినేటెడ్ పాలక మండళ్ళ నియామకాన్ని నిలిపివేయాలి

తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అబ్దుల్లాపూర్మెట్ మండలం రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ధర్నా




**అబ్దుల్లాపూర్ మెట్టు మే 15 (ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలకమండలను నియమించడాన్ని వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అబ్దుల్లాపూర్మెట్ మండలం రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్టు మండల తాసిల్దార్ కార్యాలయం ముందు భారీ ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ,సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డిలతో కలసి మాట్లాడుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్ పాలక మండలను నియమిస్తే సహకార సంఘాలకు అన్యాయం జరుగుతుందని, ప్రభుత్వం వెంటనే ఈ ఆలోచన విరమించుకొని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ప్రత్యక్ష ఎన్నికలు నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు రెవిన్యూ అధికారులకు మెమోరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్ మెట్టు మండల సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, ఓబీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి ప్రసాద్, పొన్నాల యాదగిరి, సైదులు, ఈశ్వర్, సాయిలు, మంగళపల్లి రవి, పాండు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- ఎమ్మెల్యే కాలె యాదయ్య
- చేవెళ్ల మున్సిపల్ లో ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్





**చేవెళ్ల, మే 15 (ప్రజా జ్యోతి):** పేదల సొంతింటి కలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని 18వ వార్డులో బురాన్ సుదర్శన్, సున్నపు లక్ష్మి, గుడేన్నోళ్ల శంకరమ్మ 17వ వార్డులో దాసరి నర్సింలు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇళ్లను ఎమ్మెల్యే శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలు ఇళ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందిస్తోందన్నారు. సంక్షేమ పథకాలు నిజమైన అర్హులకు చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. తన పుట్టినరోజు వేడుకలకు నాయకులు, కార్యకర్తలు శాలువాలు, పూల బొకేలు తీసుకురావద్దని సూచించారు. వాటి బదులు విద్యార్థులకు ఉపయోగపడే పుస్తకాలు, పెన్నులు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉపసర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల ముందస్తు అరెస్టు




**అబ్దుల్లాపూర్ మెట్టు మే15(ప్రజాజ్యోతి) :**తెలంగాణ ఉద్యమకారుల టియుఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రగతి భవన్ లో ఉద్యమకారుల హామీల మెమోరాండం సమర్పించే క్రమంలో గృహ అరెస్ట్ చేసి హయత్ నగర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు,ఇందుకు నిరసనగా జెనిగే విష్ణువర్ధన్ రాష్ట్ర వర్కింగ్ కన్వీనర్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు ఆరోగ్యారెంటీలలో ఉద్యమకారులది ఒకటి, మా డిమాండ్లు,250 గజాల స్థలం,పింఛన్, గుర్తింపు కార్డులు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం. జూన్ రెండవ తారీకు వరకు మా కోరికలు నెరవేర్చాల్సిందిగా ప్రభుత్వానికి విన్నవిస్తున్నాం.లేని పక్షంలో ప్రజా ప్రతినిధులైన శాసనసభ్యుల ఇండ్లను ముట్టడించడానికి సిద్ధంగా ఉన్నామని ఈ సందర్భంగా వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొంత యాదిరెడ్డి,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జోరుక రామ్, ముదిరాజ్, ముసర గారి రాజు గౌడ్, రంగారెడ్డి జిల్లా, మహిళా అధ్యక్షురాలు తండ ఉపేంద్ర యాదవ్, బాబూలాల్, రామ్, లక్ష్మణ్, ఇంద్ర, వరలక్ష్మి, బలరాం, కొత్త శివలింగం గౌడ్, చిత్రం కృష్ణ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలి

- తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరాం రెడ్డి



**తలకొండపల్లి,మే15 (ప్రజాజ్యోతి):** బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు శాంతియుతంగా జరుపుకోవాలని తలకొండపల్లి ఇన్స్పెక్టర్ జానకిరాం రెడ్డి అన్నారు. శుక్రవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్ ఆవరణంలో ముస్లిం మత పెద్దలతో ఫీజ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ జానకిరాం రెడ్డి మాట్లాడారు...బక్రీద్ సందర్భంగా గోవధ చేయవద్దని,ప్రభుత్వం గోవధను నిషేధించిందని తెలిపారు. మతాలను గౌరవించుకుంటూ పండుగలను నిర్వహించుకోవాలని ,శాంతియుతంగా ఆనందోత్సాహాలతో జరుపుకొని మత సామరస్యానికి పాటు పడాలని పేర్కొన్నారు. సోషల్ మీడియాలో మత ఘర్షణలను ప్రేరేపించే వార్తలు ఏమైనా వస్తే నమ్మవద్దని కోరారు. చిన్న అవాంఛనీయ సంఘటన జరిగిన పోలీసులకు, డయాల్ 100కు సమాచారం ఇవ్వాలన్నారు .ముస్లిం మత పెద్దల ,సలహాలు సూచనలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ విష్ణువర్ధన్ రెడ్డి,రంగారెడ్డి జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజబుర్ రెహమాన్,సజ్జ పాషా,ఆరీఫ్,ఇమ్రాన్,ఆమీన్,సుభాన్,ఎండి పాషా తదితరులు ఉన్నారు.

# బోయిన్‌పల్లి మార్కెట్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

. 30 ఏళ్ల సురక్షిత డ్రైవింగ్ సేవలకు ఆటో డ్రైవర్ రమణయ్యకు సన్మానం

. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి : ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు

. సురక్షిత డ్రైవింగ్‌తోనే ప్రమాదాల నివారణ : ట్రాఫిక్ అధికారులు






**బోయిన్ పల్లి, మే 15.(ప్రజా జ్యోతి) :** నగర కమిషనర్ ఆఫ్ పోలీస్ బి. సుమతి మరియు ట్రాఫిక్-1 డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ కె. రాహుల్ రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోయిన్‌పల్లి మార్కెట్‌లో ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోయిన్‌పల్లి మార్కెట్ కమిటీ సభ్యులు, ఆటో డ్రైవర్లు, రైడర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమానికి హాజరైన ట్రాఫిక్ ఏసీపీ తిరుమలగిరి డివిజన్ జి. శంకర్ రాజు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, మైనర్లతో వాహనాలు నడపించకూడదని, మద్యం సేవించి డ్రైవింగ్ చేయరాదని, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరి అని సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటించడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై వివరించారు. బాధ్యతాయుతమైన డ్రైవింగ్ అలవాట్లు ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని సూచించారు. అలాగే గత 30 సంవత్సరాలుగా ఎటువంటి ప్రమాదం లేకుండా సురక్షితంగా ఆటో నడుపుతున్న ఆటో డ్రైవర్ రమణయ్య ను అధికారులు ఘనంగా సన్మానించారు. ఆయన సురక్షిత డ్రైవింగ్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ వి. సర్దార్ నాయక్, ఆర్ఐ ఐ.వి. రమణయ్య, ఎస్ఐలు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్వాల్ గూడలో గుట్టపై నుంచి కింద పడి కార్మికుడు మృతి

- మృతుడు పశ్చిమ బెంగాల్ కు చెందిన తపాస్ బిస్రాగా గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఆర్జీఐఏ పోలీసులు





**రాజేంద్రనగర్, మే 15 (ప్రజా జ్యోతి)** ప్రమాదవశాత్తు గుట్టపై నుంచి కింద పడి ఓ కార్మికుడు మృతి చెందిన ఘటన ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలోని కొత్వాల్ గూడ ఔటర్ రింగ్ రోడ్డు పక్కన చోటుచేసుకుంది. పోలీసులు తెలిసిన వివరాల ప్రకారం కొత్వాల్ గూడ పరిధిలోని గుట్టల వద్ద ఓ వ్యక్తి చనిపోయాడని డయల్ 100 కు ఫోన్ రావడంతో పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి పక్కనే ఉన్న లేబర్ క్యాంపులో విచారించగా మృతుడు ఇక్కడే పని చేస్తున్నాడని తెలిపారు. మృతుడి భార్య బహమనీ సరేన్ మృతదేహాన్ని పరిశీలించి తన భర్త తపాస్ బిస్రా (35) అని నిర్ధారించింది అన్నారు. మృతుడు మృతుని భార్య మరికొందరు పశ్చిమబెంగాల్ నుండి లేబర్ క్యాంపులో ఉంటూ ఇక్కడ పనిచేస్తున్నట్లు తెలిసింది అయితే మృతుడు గురువారం సాయంత్రం నుండి కనిపించలేదని అతని భార్య అతని కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన ఎక్కడ ఆచూకీ లభించలేదని తెలిపారు. మృతుడికి ఈ ప్రాంతం కొత్త ప్రదేశం కావడం వలన దారి తెలియక రాత్రి సమయంలో గుట్ట దిగుదామని భావించి అతని చెప్పులు చేతిలో పట్టుకొని దివ్య క్రమంలో ప్రమాదవశాత్తు కాలుజారి కిందపడి తీవ్ర గాయాలతో మృతి చెందినట్లు తెలిసింది, మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# హరీష్ రావుపై కవిత విమర్శలు చేయడం మానుకోవాలి



**తలకొండపల్లి,మే15 (ప్రజాజ్యోతి) :** మాజీ మంత్రివర్యులు సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై కవిత విమర్శలు చేయడం మానుకోవాలని తలకొండపల్లి బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు గౌతారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి అన్నారు. తలకొండపల్లి మండల పరిధిలోని జులపల్లి గ్రామంలో శుక్రవారం పత్రిక విలేకరుల సమావేశంల... బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గౌతారెడ్డి విజయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ...మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్,మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించడం పట్ల కవిత మాటలు దిగజారుడని ఆయన అన్నారు. కవితా మతి స్థిమితం లేకుండా మాట్లాడుతుందని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీళ్లు రాలేదని తెలంగాణాలో వలసలు పెరిగాయని తెలియకపోతే తెలుసుకో కెసిఆర్ తెలంగాణ తెచ్చిన తర్వాత వలసలు లేవు వలసలు వెళ్లిన వారందరూ తమ స్వగ్రామానికి చేరుకొని ఆనందంగా వ్యవసాయం చేసుకుంటున్నారన్నారు కాళేశ్వరం ప్రాజెక్టు నుండి నీళ్లు రాలేదన్నడం పట్ల మీ విజ్ఞత ఎంత లోపిస్తుందో అర్థమవుతుందన్నారు. తెలంగాణాలో ఉన్నావా లేక ఢిల్లీలో మద్యం దందా చేస్తున్నావా నీళ్లు వస్తున్నాయా లేదా తెలంగాణ రైతులను అడుగు మతి స్థిమితం లేకుండా మాట్లాడొద్దని హెచ్చరించారు. ప్రాజెక్ట్ ల నుండి నీళ్లు రావడం వల్ల గ్రౌండ్ వాటర్ పెరిగి ఒక రైతు రెండు నుండి మూడు పంటలు పండిస్తున్నారని తెలిపారు. తెలంగాణ వచ్చిన తర్వాత వలసలు అనేవే లేవు అనవసరంగా అడ్డగోలుగా మాట్లాడుతున్నావని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గురించి నీకు మాట్లాడే అర్హత లేదు లిక్కర్ రాణి గా పేరు తెచ్చుకున్నావవని కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి తెలంగాణ ప్రజలకు తలవొంపులు చేస్తున్నావని గుర్తు చేశారు. కెసిఆర్ పెట్టిన బిక్షతోనే ప్రజల వద్దకు వస్తున్నావని అలాంటి కెసిఆర్,హరీష్ రావులను విమర్శించడం నీకు తగదని ఆయన హెచ్చరించారు. నీకు ఎవడు ఓట్లు వేస్తారని పార్టీ పెట్టావు కనీసం కాళేశ్వరం గురించి తెలియదు తండ్రిని లెక్కచేయని నీకు తెలంగాణా ప్రజలు తగిన బుద్ధి చెప్తారని బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు హెచ్చరించారు..

## వేసవి కాలం రాగి అంబలితో ఆరోగ్యం సుభిక్షం

- హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా




**తలకొండపల్లి,మే15 (ప్రజాజ్యోతి):**రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో ప్రధాన రహదారిపై తిరుమణి రాఘవేందర్ గౌడ్ ఇటీవల వేసవి కాలం దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన వెల్జాల్ చలివేంద్రం దగ్గర హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ షఫీ బాబా (రాగి అంబలి) పంపిణి,చేసి వేసవి కాలం ప్రజల దాహార్తి తీర్చడానికి బాటసారిలకు వాహనం దారులకు రాగి అంబలి శుక్రవారం పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంగా షఫీ బాబా మాట్లాడుతూ...వెల్జాల్ గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేసిన రాఘవేంద్ర గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల దహార్తిని తీర్చడానికి మంచి మనసుతో ఏర్పాటుచేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్రామంలోని ఎస్ బి ఐ బ్యాంకు దగ్గరికి వచ్చిన ప్రజలు చల్లటి నీరు,మాజ్జిగా, అంబలి తాగి వారి దాహార్తిని తీర్చుకుంటున్నారు. గ్రామంలో ప్రజా అవసరాలను తీర్చడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఆయిల్ శ్రీశైలం గౌడ్,సాయి కుమార్ గౌడ్,ఆయిల్ ప్రసాద్ గౌడ్,నరసింహ ముదిరాజ్,విజయ్ యాదవ్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గొలుసుకట్టు చెరువులతో వరదలకు కట్టడి

-మొదటిపేజీ తరువాయి

పర్యావరణహితమైన నగర నిర్మాణం జరుగుతుంది. చెరువుల చెంత పిల్లలు ఆడుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఓపెన్ జిమ్‌లు పెడుతున్నాం. చెరువు చుట్టూ బండ్ ఏర్పాటు చేసి వాకింగ్ ట్రాక్‌లు ఏర్పాటు చేస్తున్నాం. అన్ని వయసుల వారూ చెరువుల చెంత సేదదీరేలా అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. మురికి కూపాలుగా ఉన్న చెరువులు పర్యాటక ప్రాంతాలుగా మారుతున్నాయి. ఇప్పటికే ప్రారంభమైన అంబర్‌పేటలోని బతుకమ్మకుంట, కూకట్‌పల్లి నల్లచెరువు, పాతబస్తీలోని బమ్రుకున్ ఉద్ దౌలా చెరువులను పరిశీలిస్తే ప్రయోజనాలు అందరికీ అర్థమౌతాయన్నారు. హైడ్రా 10 సంవత్సరాల రోడ్‌మ్యాప్‌లో కనీసం 1300 చెరువులను పునరుద్ధరించి అభివృద్ధి చేయగలిగితే భూగర్భ జలాల స్థాయి పెరిగి, పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుందని హైడ్రా కమిషనర్ తెలిపారు. వరద కాలువల పునరుద్ధరణను కూడా పెద్దయెత్తున చేపట్టామన్నారు. ప్యాట్నీ నాలా ఆక్రమణలు తొలగించడంతో వరద సాఫీగా సాగుతోంది. పైన ఉన్న 20కి పైగా కాలనీలకు వరద ముప్పు తప్పించామని చెప్పారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌తో పాటు.. పర్యావరణ పరిరక్షణకు హైడ్రా కృషి చేస్తోందని చెప్పారు.

# కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించాలి.!

ధాన్యం దెబ్బతినకుండా నిల్వ సమర్థవంతంగా చేపట్టాలి

సంబంధిత అధికారులకు ఆదేశాలు

జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి



**ఇబ్రహీంపట్నం మే 15 ప్రజాజ్యోతి:** కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన రైస్ మిల్లులకు, గోదాములకు త్వరితగతిన తరలించాలని, ధాన్యం దెబ్బతినకుండా నిల్వ ప్రక్రియ సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకూడదని, కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారంగా రైస్ మిల్లులకు, గోదాములకు తరలించాలని, సంబంధిత రైస్ మిల్లర్లు, అధికారులు తరలించిన ధాన్యాన్ని త్వరగా దిగుమతి అయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అవసరం మేరకు హమాలీల సంఖ్య పెంపొందించుకోవాలని సూచించారు. ధాన్యం తరలింపుకు అవసరమైన లారీలను సమకూర్చుకోవాలని, రైస్ మిల్లుల యజమానులు ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగవంతంగా చేపట్టాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు అవసరమైన వసతులు కల్పించాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులను, టార్పలిన్ లను అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఆలస్యం లేకుండా కాంటా వేసి మిల్లులకు తరలించే చర్యలు చేపట్టాలన్నారు. రైతులు తమ పంటను విక్రయించే సమయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన అన్ని సౌకర్యాలు కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని తెలిపారు. తేమ శాతం, నాణ్యత ప్రమాణాల పరిశీలనలో పారదర్శకత పాటించాలని సూచించారు. ట్యాబ్ ఎంట్రీలను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.

## సంజీవయ్య నగర్‌లో బోర్‌వెల్ పంప్ మరమ్మతు పూర్తి

. తాగునీటి సమస్యకు చెక్.. స్థానికుల హర్షం
. జక్కుల మహేశ్వరరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్న కాలనీ వాసులు





**బోయిన్ పల్లి, మే 15.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ వార్డు--1 పరిధిలోని సంజీవయ్య నగర్ కాలనీ, చిన్న తుక్కట్ట, న్యూ బోవెన్‌పల్లిలో సబ్‌మర్సిబుల్ బోర్‌వెల్ పంప్ మరమ్మతు పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. దీంతో గత కొద్ది రోజులుగా నెలకొన్న తాగునీటి సమస్యకు పరిష్కారం లభించడంతో కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సమస్యను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన మాజీ వైస్ ప్రెసిడెంట్, కంటోన్మెంట్ బోర్డు మాజీ సభ్యుడు జక్కుల మహేశ్వర్ రెడ్డి కు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే సమస్యపై వెంటనే స్పందించి మరమ్మతు పనులు చేపట్టేలా చర్యలు తీసుకున్న సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేది మరియు ఎలక్ట్రికల్ ఏఈ పి. సావన్ కుమార్ కు కాలనీవాసులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సమస్య పరిష్కారంతో కాలనీలో నీటి సరఫరా పునరుద్ధరించబడిందని, అధికారులు ఇదే విధంగా ప్రజా సమస్యలపై స్పందించాలని స్థానికులు కోరారు.

## బాలేనో కారు ఢీకొని ఇద్దరు మృతి

- బైక్‌ను ఢీకొట్టి.. పాదచారిపైకి దూసుకెళ్లిన కారు
- ఈర్లపల్లి వద్ద విషాదం.. డ్రైవర్‌పై కేసు

**చేవెళ్ల, మే 15(ప్రజా జ్యోతి):** అతివేగం ఇద్దరి ప్రాణాలను బలితీసుకుంది. వెనుక నుంచి దూసుకొచ్చిన బాలెనో కారు ముందు బైక్‌ను ఢీకొట్టి.. ఆ తర్వాత రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న వ్యక్తిని ఢీకొనడంతో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ప్రాణాలు విడిచారు. పోలీసుల కథనం ప్రకారం.. చేవెళ్ల మండలం ఈర్లపల్లి సమీపంలో గురువారం సాయంత్రం 6 గంటల సమయంలో గొంగళ్ల శ్రీరామ్ (గొల్లగూడ) తన ఎఫ్‌జెడ్ బైక్‌పై ఎంకేపల్లి నుంచి ఈర్లపల్లి వైపు వెళ్తున్నాడు. అదే మార్గంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన మారుతి బాలెనో కారు బైక్‌ను బలంగా ఢీకొట్టింది. అనంతరం అదుపుతప్పిన కారు రోడ్డుపక్కన నడుస్తున్న ఫకీర్ మహబూబ్ షా(ఈర్లపల్లి)ను కూడా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫకీర్ మహబూబ్ షా అక్కడికక్కడే మృతి చెందాడు. తీవ్రంగా గాయపడిన శ్రీరామ్ చికిత్స కోసం హైదరాబాద్‌లోని కాంటినెంటల్ ఆస్పత్రికి తరలించారు. అయితే చికిత్స పొందుతూ శుక్రవారం తెల్లవారుజామున 2.37 గంటలకు మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన బాలెనో కారును కోస్గికి చెందిన కృష్ణయ్య నడుపుతున్నట్లు గుర్తించిన పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కాంగ్రెస్ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

బీఆర్ఎస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి: ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**బోయిన్ పల్లి, మే 15.(ప్రజా జ్యోతి):** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో కూకట్పల్లి నియోజకవర్గ మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రపూరిత రాజకీయాలకు పాల్పడుతోందని ఆరోపించారు. ఎన్నో సంవత్సరాలుగా ఓటు హక్కు కలిగిన ప్రజల ఓట్లను కూడా తొలగించే ప్రయత్నాలు జరుగుతున్నాయని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల నిర్ణయాలపై ప్రజల్లో ఆందోళన నెలకొందన్నారు. అభివృద్ధిని పక్కనపెట్టి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని విమర్శించిన ఆయన, ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి ఈ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపు...

## బాలానగర్ మెట్రో సమీపంలో గంజాయి రవాణా గుట్టురట్టు

907 గ్రాముల గంజాయి స్వాధీనం...యువకుడు అరెస్ట్



**కూకట్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి పోలీసుల అప్రమత్తతతో బాలానగర్ మెట్రో స్టేషన్ సమీపంలో గంజాయి అక్రమ రవాణా విక్రయానికి సంబంధించిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. నమ్మదగిన సమాచారంతో కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎస్.ఐ వి. తుకారాం ఆధ్వర్యంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో బాలానగర్ మెట్రో స్టేషన్ సమీపంలోని మెట్రో పిల్లర్ నెం. 863 వద్ద ఖాళీ ప్రదేశంలో అనుమానాస్పదంగా సంచరిస్తూ గంజాయి విక్రయానికి ప్రయత్నిస్తున్న మాదరబోయిన సాయి కుమార్ (24) అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు అతని వద్ద తనిఖీలు నిర్వహించగా సుమారు 907 గ్రాముల గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. విచారణలో నిందితుడు ఒడిశా రాష్ట్రానికి చెందిన పూర్ణచంద్ర అనే వ్యక్తి వద్ద నుంచి గంజాయిని తెచ్చుకొని, అధిక ధరలకు తనకు పరిచయం ఉన్న సాయి కృష్ణ, టక్కు అనే వ్యక్తులకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కూకట్‌పల్లి పోలీసులు ఎన్ డి పీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. నగరంలో మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు హెచ్చరించారు.

# నీట్ పరీక్ష రద్దు --- బీజేపీ పాలనలో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలోకి

- ఎన్ టి ఏ వైఫల్యాలపై సమగ్ర విచారణ జరపాలి
- పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలి
- జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు ఎరవెల్లి జగన్



**కూకట్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఎంతో కష్టపడి సిద్ధమైన నీట్ 2026 పరీక్ష పేపర్ లీక్ ఆరోపణల నేపథ్యంలో రద్దు కావడం దేశ విద్యా వ్యవస్థపై ప్రజల్లో తీవ్ర అనుమానాలను కలిగిస్తోంది. ఒక నిమిషం ఆలస్యంగా వచ్చిన విద్యార్థిని పరీక్ష కేంద్రంలోకి అనుమతించని అధికారులు, చెవిపోగులు, గడియారాలు, షూస్, బెల్టులు వంటి చిన్న చిన్న వస్తువులపై కఠిన నిబంధనలు అమలు చేసే వ్యవస్థ, అసలు ప్రశ్నాపత్రాలు ఎలా బయటకు వెళ్తున్నాయనే విషయంలో మాత్రం పూర్తిగా విఫలమైందని జేఎన్టీయూహెచ్ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, తెలంగాణ ఉద్యమకారుడు ఎరవెల్లి జగన్ అన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఎర్రవెల్లి జగన్ మాట్లాడుతూ విద్యార్థులను గంటల తరబడి తనిఖీ చేసే ప్రభుత్వ యంత్రాంగం, పేపర్ లీక్ మాఫియాను అడ్డుకోవడంలో ఎందుకు శ్రద్ధ పెట్టలేకపోయిందనే ప్రశ్నకు కేంద్ర ప్రభుత్వం సమాధానం చెప్పాలి. కోట్లాది మంది యువత భవిష్యత్తుతో ఇలా నిర్లక్ష్యంగా వ్యవహరించడం అత్యంత దారుణం. 2014 తర్వాత దేశంలో వరుసగా పేపర్ లీక్ ఘటనలు చోటుచేసుకోవడం బీజేపీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. నీట్, యు జి సి, ఎన్ ఇ టి, ఎస్ఎస్సి, రైల్వే, పోలీస్, టీచర్ ఎలిజిబిలిటీ పరీక్షలు ఇలా అనేక పరీక్షల్లో అవకతవకలు వెలుగుచూశాయి. వివిధ మీడియా నివేదికల ప్రకారం 2019 నుండి 2024 మధ్య దేశవ్యాప్తంగా కనీసం 65 ప్రధాన పరీక్షలు పేపర్ లీక్‌లతో ప్రభావితమయ్యాయి. నీట్ పరీక్షకు సంబంధించి కూడా 2016, 2021, 2024, ఇప్పుడు 2026లో మళ్లీ లీక్ ఆరోపణలు రావడం దేశ ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. 2024లో యు జి సి, ఎన్ ఈ టి పరీక్షను కూడా "పరీక్ష సమగ్రత దెబ్బతింది" అంటూ కేంద్ర ప్రభుత్వం స్వయంగా రద్దు చేయాల్సి వచ్చింది. అప్పట్లో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పేపర్ లీక్‌లను అడ్డుకోలేని కేంద్ర ప్రభుత్వం, యువతకు ఉద్యోగాలు ఇవ్వడంలో విఫలమై ఇప్పుడు పరీక్షల నిర్వహణలో కూడా పూర్తిగా చేతులెత్తేసింది. ప్రతి సంవత్సరం విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షలకు హాజరవుతుంటే, ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోంది. పరీక్షలు లీక్ అవుతున్నాయి, పరీక్షలు రద్దవుతున్నాయి, విద్యార్థుల జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. పేపర్ లీక్ మాఫియా మాత్రం పెరుగుతోందని, విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆపాలని అన్నారు. ఎన్ టి ఏ వైఫల్యాలపై సమగ్ర విచారణ జరపి, పేపర్ లీక్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. దేశ యువతకు న్యాయం చేయాలని జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేత ఎరవెల్లి జగన్ డిమాండ్ చేసారు.

## అల్వాల్‌లో బీఆర్ఎస్ బలోపేతమే లక్ష్యం: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

193 వెంకటాపురం డివిజన్‌లో విస్తృత స్థాయి సమావేశం
-- సభ్యత్వ నమోదు ముమ్మరం చేయాలని పిలుపు





**అల్వాల్, మే 15 (ప్రజా జ్యోతి):** మల్కాజ్‌గిరి నియోజకవర్గ పరిధిలోని 193 వెంకటాపురం డివిజన్‌లో బీఆర్ఎస్ పార్టీ సంస్థాగత ఎన్నికల నేపథ్యంలో విస్తృత స్థాయి సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశం అల్వాల్‌లోని పంజాబ్ కమ్యూనిటీ హాల్ లో జరిగింది. కార్యక్రమానికి పార్టీకి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, స్థానిక ప్రతినిధులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు హాజరై సభను విజయవంతం చేశారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ పార్టీ బలోపేతమే ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, ఐక్యంగా పనిచేయడం ద్వారానే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు.

కార్యకర్తలు ప్రజలతో సన్నిహితంగా ఉండాలని, ఇంటింటికీ వెళ్లి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఎమ్మెల్యే సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు వివరించి, కొత్త సభ్యులను చేర్చుకోవడం ద్వారా పార్టీ స్థాయిని మరింత విస్తరించాలని పిలుపునిచ్చారు. గ్రామాలు, వార్డులు, డివిజన్ స్థాయిల్లో బలమైన వ్యవస్థను నిర్మించడమే ఈ కార్యక్రమాల ఉద్దేశమని తెలిపారు.

సంస్థాగత ఎన్నికలు పార్టీకి కీలకమని, ఈ ఎన్నికల ద్వారా కొత్త నాయకత్వాన్ని వెలికి తీసే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నిబద్ధతతో పనిచేసే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. పార్టీ బలోపేతం కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

ఈ సమావేశంలో పలువురు పార్టీ నాయకులు మాట్లాడుతూ, కార్యకర్తలు మరింత చురుకుగా పనిచేయాలని, ప్రజల సమస్యలను తతెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

ఈ కార్యక్రమంలో జామ, విశాల్, వి ఎన్ రాజు, నిర్మల, జాజుల అంజయ్య, తురుము మల్లేష్, నరసింహ, లక్ష్మి తదితర ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొననున్నారు.

మొత్తంగా ఈ సమావేశం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, పార్టీ భవిష్యత్ కార్యాచరణకు మార్గదర్శకంగా నిలిచింది. రాబోయే రోజుల్లో మరిన్ని సమావేశాలను నిర్వహించి, బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని నాయకులు నిర్ణయించారు.

## ఎస్ఐఆర్ పేరుతో అక్రమంగా 40 వేల ఓట్లను తొలగించారు

ఆధారాలతో సహా జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశాం
ఓట్లను తొలగిస్తే ఊరుకునే ప్రసక్తే లేదు... ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు



**కూకట్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి) :** ఎస్ఐఆర్ పేరుతో అక్రమంగా 40 వేల ఓట్లను తొలగించారని, క్షేత్రస్థాయిలో పరిశీలన లేకుండా ఓట్లను ఎలా తొలగిస్తారని కూకట్ పల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అధికారులపై మండిపడ్డారు. శుక్రవారం కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంపు కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రధానంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో కూకట్‌పల్లి నియోజకవర్గంలో ఓట్లను తొలగిస్తున్నారు అని, బూతు లెవెల్ స్థాయిలో తనిఖీలు చేపట్టి ఓట్ల పై నిర్ణయం తీసుకోవాల్సిన అధికారులు, క్షేత్ర స్థాయిలో పరిశీలించకుండానే ఓట్లను తొలగిస్తున్నారు అని అన్నారు. ఇప్పటి వరకు ఫతే నగర్ డివిజన్ లో 351 నుండి 366 నంబర్ బూతులలోని గౌతం నగర్, మాధవి నగర్, నాగార్జున కాలనీ, శోభన కాలనీ, పైప్ లైన్ రోడ్ లలో ఓట్లను తొలగించారు అని వివరించారు. సుమారు 40 వేల ఓట్లను తొలగించారని చెప్పారు. ఇందుకు సంబంధించి ఆధారాలతో సహా జోనల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసామని, క్షేత్ర స్థాయి పరిశీలన లేకుండా ఓట్లను తొలగిస్తే చూస్తూ ఊరుకునేది లేదు అని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగానే కేటీఆర్ కు మూడు నెలల ముందు ఏసీబీ కోర్టు నోటీసులు, ప్రజా సమస్యలపై ప్రశ్నించే కేటీఆర్ ని తట్టుకోలేక నోటీసులు ఇచ్చారు అని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్ని భయభ్రాంతులకు గురిచేసిన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు భయపడరు అని అన్నారు. వారుప్రజల తరపున పోరాడుతారు, ప్రజా సమస్యలను వెలికి తీస్తారు అని అన్నారు. బడే బాయ్ చోటే బాయ్ ఒక్కటేనని మరోసారి తెలంగాణ ప్రజలకు అర్థమైంది అని, రాబోయే ఎన్నికల్లో ప్రజలు రెండు పార్టీలకు గుణపాఠం చెప్తారు అనే భయంతోనే ఓట్లు తొలగిస్తున్నారు అని ఈ సందర్భంగా వివరించారు.

## కౌన్సిలర్ మహేష్ జన్మదిన సందర్భంగా ఉచిత కంటి పరీక్ష శిబిరం





- యెన్కెపల్లి గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు
అవసరమైన వారికి కళ్లజోడుల పంపిణీ

**మొయినాబాద్, మే 15 (ప్రజా జ్యోతి):** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి గ్రామంలో 11వ వార్డు కౌన్సిలర్ మద్యపాగు మహేష్ తన జన్మదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఉదయం ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని నిర్వహించారు. గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి స్థానికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ప్రత్యేక వైద్య బృందం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించి, చూపు సమస్యలు ఉన్న వారికి తగిన సూచనలు అందించారు. అవసరమైన వారికి ఉచితంగా కళ్లజోడులు పంపిణీ చేయడం జరిగింది. చిన్నారులు, వృద్ధులు, మహిళలు ఈ కార్యక్రమాన్ని ఉపయోగించుకుని పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మద్యపాగు మహేష్ మాట్లాడుతూ ప్రజలకు సేవ చేయడమే తన ముఖ్య లక్ష్యమని తెలిపారు. పుట్టినరోజును ఆడంబరంగా జరుపుకోవడం కంటే ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు మహేష్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 9 వ వార్డ్ కౌన్సిలర్ ముదిగొండ ప్రభాకర్ యాదవ్, సికిందర్, మహేష్ బాబు ముదిరాజ్, కావలి శ్రీనివాస్,

## ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదు

- చేవెళ్లలో ఓటర్ల జాబితా సవరణకు ప్రత్యేక డ్రైవ్
- జూన్ 25 నుంచి ఇంటింటి సర్వే
- చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి



**చేవెళ్ల మే 15(ప్రజా జ్యోతి):**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని చేవెళ్ల ఆర్డీవో పార్థసింహారెడ్డి తెలిపారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ--2026 కార్యక్రమంలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించి కొత్త ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారి ఆర్డీఓ పార్థసింహారెడ్డి గురువారం షెడ్యూల్ విడుదల చేశారు. ఆర్డీవోలు తమ పరిధిలోని బూత్ లెవల్ ఏజెంట్లతో సమావేశాలు నిర్వహించి, బీఎల్‌వోల ద్వారా ఇంటింటి సర్వే చేపట్టనున్నట్లు తెలిపారు. మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు మారిన వారి పేర్ల తొలగింపుపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు పేర్కొన్నారు. షెడ్యూల్ ప్రకారం జూన్ 25 నుంచి జూలై 24 వరకు ఇంటింటి సర్వే నిర్వహించనున్నారు. జూలై 24న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదల చేయనుండగా, జూలై 31న ముసాయిదా జాబితాను ప్రకటించనున్నారు. జూలై 31 నుంచి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలు, క్లెయిమ్స్ స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 28లోపు వాటి పరిష్కారం పూర్తి చేసి అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా ప్రచురించినట్లు తెలిపారు.

# ఉద్యమకారుల పేరుతో వసూళ్లు..!

- ఫోరం పేరుతో మరో సంస్థ.. ప్రభుత్వానికి ఫిర్యాదు
- 250 గజాల స్థలం, పెన్షన్ హామీలతో మోసం చేస్తున్నారంటూ ఆరోపణలు

**చేవెళ్ల మే 15(ప్రజా జ్యోతి):** దతెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతో కొందరు వ్యక్తులు అక్రమంగా వ్యవహరిస్తూ ఉద్యమకారులను తప్పుదోవ పట్టిస్తున్నారంటూ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నాయకులు డీజీపీకి ఫిర్యాదు చేశారు. గత తొమ్మిది సంవత్సరాలుగా కొనసాగుతున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం పేరుతోనే మరో సంస్థను రిజిస్ట్రేషన్ చేయించుకుని ప్రభుత్వ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 250 గజాల స్థలం, రూ.25 వేల పెన్షన్ హామీల పేరుతో అమాయక ఉద్యమకారుల నుంచి వసూళ్లు చేస్తున్నారని ఆరోపించారు. హామీలు అమలు చేయిస్తామంటూ నమ్మబలికి డబ్బులు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. ఇటీవల కరీంనగర్‌లో నిర్వహించిన సమావేశంలో ఫోరం కమిటీపై అసత్య ప్రచారం చేశారని, ప్రస్తుత కమిటీని బద్నాం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఫిర్యాదుదారులు ఆరోపించారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరంలో కీలక బాధ్యతలు నిర్వహించిన కొందరు వ్యక్తులే ఇప్పుడు వేరే సంస్థ పేరుతో కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఈ వ్యవహారంపై ప్రభుత్వం, పోలీస్ శాఖ వెంటనే జోక్యం చేసుకుని అసలు వాస్తవాలను బయటపెట్టాలని, ఉద్యమకారుల పేరుతో జరుగుతున్న మోసాలను అరికట్టాలని ఫోరం సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమకారుల గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.




# ప్రజాజ్యోతి EFFECT

## ఫుట్పాత్ ఆక్రమణలను కూల్చివేసిన అధికారులు

మేడ్చల్, మే 15 (ప్రజాజ్యోతి): ప్రజాజ్యోతి దినపత్రిక ప్రచురించిన పెదనానికి స్పందన లభించింది. "ఫుట్ పాత్ ఆక్రమణలకు అడ్డాగా కేఎల్ఆర్" అనే శీర్షికతో ప్రచురించిన కథనానికి సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి ఫుట్పాత్ ఆక్రమణలను కూల్చివేశారు. శుక్రవారం ఉదయం పోలీసు బందోబస్తు నడుమ మేడ్చల్ సర్కిల్ పరిధి పూడూరు - కిష్టాపూర్ డివిజన్లోని కేఎల్ఆర్ లో కొన్ని సంవత్సరాలుగా ఫుట్పాత్లను విచ్చలవిడిగా ఆక్రమణలను చేపట్టగా వాటిని మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది కూల్చి వేశారు. ఫుట్ పాత్లను ఆక్రమిస్తే సహించేది లేదని అధికారులు సూచిస్తున్నారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఫుట్పాత్ అక్రమణాలను తొలగించి చర్యలు తీసుకోమామని అధికారులు చెబుతున్నారు. ఫుట్పాత్లను ఆక్రమిస్తే చర్యలు తప్పవని మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు హెచ్చరించారు.




ప్రజాజ్యోతి
ఫుట్ పాత్ ఆక్రమణలకు అడ్డాగా కేఎల్ఆర్

## 192 డివిజన్ టెంపుల్ అల్వాల్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం





**అల్వాల్, మే 15: (ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో 192 డివిజన్ టెంపుల్ అల్వాల్‌లో నిర్వహించనున్న ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ సమావేశానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. డివిజన్ పరిధిలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, రానున్న రాజకీయ కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు పార్టీ నాయకులు తెలిపారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పార్టీ శ్రేణులు ప్రజల్లోకి వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించనున్నట్లు సమాచారం. అలాగే టెంపుల్ అల్వాల్ డివిజన్ అభివృద్ధికి మరిన్ని కార్యక్రమాలు చేపట్టేందుకు కట్టుబడి ఉన్నామని పార్టీ నాయకులు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి, పరమేష్, శరణ్ గిరి, యాదగిరి గౌడ్, శ్రీధర్ గౌడ్, విజయ్ శేఖర్, హనుమంత్, వి.ఎన్. రాజు, జార్జ్, లింగా రెడ్డి, శ్రీనివాస్, సురేష్, రాజు, వెంకటరమణ, రామానుజన్, అరవింద్, విశాల్, విద్యాసాగర్, అమూల్, సింథిల్, ప్రేమ్, హనుమంతు, జస్వీర్ సింగ్, ఆరిఫ్ రెహ్మత్ ఖాన్, సాజిద్, ప్రశాంత్, అరుణ్, సుధీర్, జామ మహేందర్, అంజయ్య, వెంకటేష్, మహేష్, మాధవి, అనురాధ, నందిని, నిర్మలతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## బక్రీద్‌కు ముందస్తు శాంతి కమిటీ సమావేశం

. సామరస్య వాతావరణం కోసం పోలీసుల కీలక సూచనలు







**బోయిన్‌పల్లి, మే 15 (ప్రజాజ్యోతి):** రాబోయే బక్రీద్ పండుగ సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ, సామరస్య వాతావరణం నెలకొల్పడం ప్రజల్లో అవగాహన కల్పించేందుకు బేగంపేట్ డివిజన్ స్థాయి శాంతి కమిటీ సమావేశం శుక్రవారం బోయిన్‌పల్లిలోని గాయత్రి గార్డెన్స్‌లో నిర్వహించబడింది. ఈ సమావేశానికి మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్ అధ్యక్షత వహించారు. సమావేశంలో ఏసీపీ బేగంపేట్‌తో పాటు బోయిన్‌పల్లి, బేగంపేట్, ఆల్వాల్, మారేడుపల్లి పోలీస్ స్టేషన్ల ఎస్‌హెచ్‌ఓలు, డీఐలు, ఎస్‌ఐలు వివిధ కమ్యూనిటీ ప్రతినిధులు పాల్గొన్నారు. రాబోయే బక్రీద్ పండుగను శాంతియుతంగా, సౌహార్ద వాతావరణంలో నిర్వహించేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు వివరించారు. ప్రజలు పరస్పర సామరస్యాన్ని కాపాడుకోవాలని, చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోరాదని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలు, వదంతులు లేదా శాంతిభద్రతలకు భంగం కలిగించే సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. పండుగ సమయంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖకు ప్రజలు పూర్తి సహకారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## బాలికపై అత్యాచారం కేసులో కానిస్టేబుల్‌కు 31 ఏళ్ల జైలు

పోక్సో ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు

**బోయిన్ పల్లి, మే 15 (ప్రజా జ్యోతి):** బాలికపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడిగా ఉన్న పోలీస్ కానిస్టేబుల్‌కు పోక్సో ప్రత్యేక కోర్టు కఠిన శిక్ష విధించింది. బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్‌కు చెందిన కేసులో నిందితుడు వరదరాజ్ సుదేశ్ ఉమేష్ (39), సిక్ విలేజ్, బోయిన్‌పల్లి నివాసి, ప్రస్తుతం పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. ఈ కేసును విచారించిన హైదరాబాద్ పోక్సో ప్రత్యేక సెషన్స్ జడ్జి జి. ఉదయ్ భాస్కర్ రావు శుక్రవారం తీర్పు వెలువరించారు. నిందితుడిని భారతీయ శిక్షాస్మృతి సెక్షన్లు 376(2)(ట), 376(3), 506తో పాటు పోక్సో చట్టంలోని సెక్షన్లు 4(2), 6 తీ/ష 5(అ) కింద దోషిగా తేల్చారు. కోర్టు నిందితుడికి మొత్తం 31 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడంతో పాటు రూ.12 వేల జరిమానా విధించింది. అలాగే బాధిత బాలికకు రూ.1 లక్షల పరిహారం అందజేయాలని ఆదేశించింది. ఈ కేసును డీఎస్పీ సి. అంజయ్య, ఇన్‌స్పెక్టర్ కె. రవికుమార్ దర్యాప్తు చేయగా, స్పెషల్ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం. రమాదేవి, అదనపు పీపీ కె. ప్రతాప్ రెడ్డి తరఫున వాదనలు వినిపించారు. కోర్టు విధుల్లో పీసీలు ఎం. కళ్యాణ్ వడ్ల, జె. సాయి కుమార్ సేవలందించారు.

## భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావుని బీజేపీ నాయకుడు ఏనుగుల తిరుపతి మర్యాదపూర్వకంగా కలిశారు.



**బోయిన్ పల్లి, మే 15. (ప్రజా జ్యోతి):** ఈ నెల 10వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన నరేంద్ర మోదీ సభ విజయవంతంగా నిర్వహించబడిన సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులకు అభినందనలు తెలిపారు. సభకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరుకావడం, పార్టీ శ్రేణుల సమన్వయంతో కార్యక్రమం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కార్యకర్తలు సమిష్టిగా కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

## దిల్‌సుఖ్‌నగర్‌లో మహిరాం డాన్స్ స్టూడియో ప్రారంభం

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి






**ఎల్బీనగర్ (ప్రజా జ్యోతి) ప్రతినిధి:** ఎల్బీనగర్ నియోజకవర్గంలోని దిల్‌సుఖ్‌నగర్ ద్వారకాపురంలో మహిరాం డాన్స్ స్టూడియోను ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి హాజరై నిర్వాహకులు మహి, రామ్‌లతో కలిసి స్టూడియోను ప్రారంభించారు. అనంతరం అతిథులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ యువతలో నృత్యంపై ఆసక్తిని పెంపొందించేందుకు ఆధునిక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. స్టూడియోలో వెస్ట్రన్, హిప్ హాప్, ఫోక్, ఫ్రీస్టైల్, క్లాసికల్, జుంబా, ఏరోబిక్స్ తదితర డాన్స్ శిక్షణలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శశిధర్ రెడ్డి డాన్స్ మాస్టర్ చెర్రీ రామకృష్ణ సాయి ప్రశాంత్ చింటూ జలంధర్ పులికిరణ్ శ్రీధర్ సాయి నాగరాజు స్థానిక యువత, కళాభిమానులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లి జ్ఞాపకార్థం మసీదు నిర్మాణం

- అల్లాహ్ సేవలో మహమ్మద్ యాసిన్ అరుదైన సేవ
- నిజాంపేట్ మేడిపల్లిలో నేడు ప్రార్థనల మధ్య ప్రారంభం



**చేవెళ్ల మే 14(ప్రజా జ్యోతి):** తల్లి జ్ఞాపకాన్ని కన్నీటిలో కాదు.. సేవలో నిలబెట్టాడు ఓ తనయుడు. అల్లాహ్ సేవలో భాగంగా స్వంత ఖర్చులతో మసీదు నిర్మించి మాతృభక్తిని చాటుకున్నాడు. చేవెళ్ల మున్సిపల్ పరిధి కందవాడ వార్డుకు చెందిన మహమ్మద్ యాసిన్ చేసిన ఈ సేవా కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది. ఆరేళ్ల క్రితం మరణించిన తన తల్లి సలీమా బేగం జ్ఞాపకార్థంగా వికారాబాద్ జిల్లా పూడూరు మండలం నిజాంపేట్ మేడిపల్లి గ్రామంలో యాసిన్ స్వంత నిధులతో మసీదు నిర్మించారు. ఆ గ్రామంలో నమాజ్ చేసేందుకు మసీదు లేకపోవడంతో ఈ సేవా కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. శనివారం ప్రార్థనల నడుమ మసీదును ప్రారంభించనున్నారు. మసీదులో వినిపించే ప్రతి అజాన్, జరిగే ప్రతి నమాజ్, చేసే ప్రతి దువా తన తల్లికి సవాబ్‌గా చేరాలని కోరుకుంటున్నట్లు యాసిన్ తెలిపారు. తల్లి ప్రేమను ఖైరాత్‌లో నిలబెడుతూ సదఖా-ఏ-జారియాగా ఈ మసీదును నిర్మించిన ఆయనపై పలువురు అభినందనలు కురిపిస్తున్నారు. తన సంపాదనను సమాజ హితానికి వినియోగిస్తూ మానవతా దృక్పథాన్ని చాటుతున్న మహమ్మద్ యాసిన్‌కు అల్లాహ్ మరింత బరఖత్ ప్రసాదించాలని స్థానికులు దువా చేస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com